విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు


విజయ
సారథి
తెలుగు దినపత్రిక
RNI / APTEL/2015/64956



టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే
సం॥ సెల్ నెం : 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 27-02-2025 | సంపుటి : 11 | సంచిక : 48 | పేజీలు : 8 | వెల : రూ 3-00
కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# శివరాత్రి శుభాకాంక్షలు: సిఎం చంద్రబాబు




అమరావతి: పవిత్రమైన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నదీ స్నానాలు, ఉపవాసం, జాగరణ దీక్షలను అత్యంత నిష్ఠతో ఆచరిస్తున్న భక్తులకు ఆ శంకరుడు సకల శుభాలను, ఆనంద ఆరోగ్యాలను అనుగ్రహించాలని కోరుకుంటున్నానని పేర్కొంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# ఏపీకి కేంద్రం నిధులకు గ్రీన్ సిగ్నల్.

మహాశివరాత్రి సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక మూలధన సాయం కింద రూ. 397 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులు మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టుల కోసం వినియోగించుకోవచ్చు. కేంద్రం మొత్తం రూ. 2,530 కోట్లు కేటాయించగా, మొదటి విడతలో ఆరు రాష్ట్రాలకు రూ. 615 కోట్లు మంజూరు చేసింది. ఇందులో అధిక భాగం, అంటే రూ. 397 కోట్లు (64.55%) ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే కేటాయించింది. నిధుల కేటాయింపుకేంద్ర ప్రభుత్వం కేరళ, మధ్యప్రదేశ్, గోవా, అస్సాం, హిమాచల్‌ప్రదేశ్‌లతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక సాయం అందించింది. అయితే మొత్తం కేటాయించిన నిధుల్లో అత్యధిక భాగం ఏపీకి రావడం రాష్ట్రానికి మంచి అవకాశం అని అధికారులు తెలిపారు. ఈ నిధులతో అవసరమైన నిర్మాణాలు చేపట్టేందుకు



ఆయా శాఖలు వినియోగించుకోవచ్చు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం సీఎస్ఎస్ (కేంద్ర ప్రాయోజిత పథకాలు) కింద ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 1,000 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులను రెవెన్యూ, వ్యవసాయ పద్దుల కింద మార్చి తొలి వారంలో రాష్ట్ర ఖాతాలో జమ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడంతోనే ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది.

డీఐఎల్ఆర్ఎంపీ (డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్) కింద అందిన నిధులను భూమి రికార్డుల డిజిటలైజేషన్, రెవెన్యూ రికార్డుల ఆధునికీకరణ, 12 అంకెల విశిష్ట సంఖ్య వంటి ప్రాజెక్టులకు ఉపయోగించనున్నారు. ఏపీ ప్రభుత్వం ముందుగా ఖర్చు చేసిన నిధులను సీఎస్ఎస్ కింద తిరిగి క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంటుంది. నేతల పాత్రఆంధ్రప్రదేశ్‌కు ఈ నిధులు కేటాయించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రెవెన్యూ స్పెషల్ సీఎస్ ఆర్.పి. సిసోడియా, సీసీఎల్ఏ జయలక్ష్మిల చొరవ ప్రముఖంగా పనిచేసింది. ప్రత్యేక సహాయ నిధుల కింద ఏపీకి భారీగా నిధులు రావడం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడనుంది. కేంద్రం ప్రకటించిన ఈ నిధులు ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో మేలు చేస్తాయి. మౌలిక సదుపాయాలు, భూసంబంధిత ప్రాజెక్టులు, వ్యవసాయ అభివృద్ధికి వీటిని సద్వినియోగం చేసుకోవడం రాష్ట్ర ప్రభుత్వంపై ఆధారపడి ఉంది. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహాయ నిధులు ఎప్పుడూ కీలకమైనవే. ఈసారి అధిక భాగం ఏపీకి కేటాయించడం రాష్ట్రానికి గొప్ప అవకాశమని చెప్పొచ్చు. గత వారం అమిత్ షా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు ?608.08 కోట్ల సహాయ నిధులను ఆమోదించింది, గత సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్రంగా ప్రభావితమైన ఆంధ్రప్రదేశ్.

# రెండో రోజు ముగిసిన వల్లభనేని వంశీ విచారణ



అమరావతి : టీడీపీ కార్యాలయంపై దాడి కేసు, కార్యాలయ సిబ్బంది కిడ్నాప్‌కేసులో రిమాండ్‌లో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు వల్లభనేని వంశీ విచారణ రెండో రోజు ముగిసింది. బుధవారం ఉదయం విజయవాడ జైలు వద్ద కస్టడీలోకి తీసుకున్న పోలీసులు వంశీని వైద్య పరీక్షల నిమిత్తం జీజీహెచ్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దాదాపు 5 గంటల పాటు విచారించారు. ఆయనతో పాటు మరో ఇద్దరు నిందితులను ముగ్గురు ఏసీపీలు వేర్వేరుగా విచారించారు. ఈ సందర్భంగా సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల వెనుక ఎవరున్నారని సాంకేతిక సాక్ష్యాల ఆధారంగా ముగ్గురిని ప్రశ్నించినట్లు సమాచారం. విచారణ తరువాత మరోసారి పరీక్షల నిమిత్తం వంశీని జీజీహెచ్‌కు తీసుకెళ్లి వైద్య పరీక్షల అనంతరం జైలుకు తరలించారు.

# దోషులైన నేతలపై జీవిత కాల నిషేధం: కేంద్రం ఏమన్నదంటే..



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది.

# తమిళనాడులో వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే : అమిత్ షా



న్యూఢిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమిళనాడు లోని స్టాలిన్ సర్కారు పై నిప్పులు చెరిగారు. బుధవారం ఆ రాష్ట్రంలోని కోయంబత్తూరు, తిరువన్నమలై, రామనాథపురం జిల్లా కేంద్రాల్లో బీజేపీ కార్యాలయాలను ప్రారంభించిన అనంతరం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా మాట్లాడారు. డీఎంకే అవినీతి పార్టీ అని, అవినీతిపరులంతా ఆ పార్టీలోనే ఉన్నారని విమర్శించారు. అవినీతి కేసుల్లో డీఎంకే నేతలు మాస్టర్ డిగ్రీలు చదివారని అమిత్ షా మండిపడ్డారు. వాళ్ల నాయకుల్లో ఒకరు క్యాష్ ఫర్ జాబ్స్ కేసులో, మరొకరు మనీ లాండరింగ్, అక్రమ ఇసుక తవ్వకం కేసులో, ఇంకొకరు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఉన్నారని చెప్పారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు నిధులు ఇవ్వడం లేదని సీఎం స్టాలిన్ చేసిన ఆరోపణలను కూడా షా ఖండించారు. గత ఐదేళ్లలో తమిళనాడుకు కేంద్రం ఐదు లక్షల కోట్లు ఇచ్చిందని చెప్పారు. తమిళనాడులో అవినీతిని అంతమొందించడమే బీజేపీ లక్ష్యమని షా వ్యాఖ్యానించారు. 2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏదే విజయమని, ఇక్కడ ఎన్డీఏ సర్కారు కొలువుదీరుతుందని జోష్యం చెప్పారు. జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని రాష్ట్రం నుంచి పారదోలాలని అన్నారు.

# ఎన్నికల ఫైటింగ్‌కు రెడీ.. చేతులెత్తేసిన వైసీపీ.. టీడీపీకి పోటీ ఎవరంటే..

అమరావతి: ఏపీ లో కృష్ణా గుంటూరు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఎన్నికల నిర్వహణకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. కృష్ణా జిల్లా, మచిలీపట్నం నోబుల్ కళాశాల నుంచి ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు అధికారులు పంపుతున్నారు. నోబుల్ కాలేజీ నుంచి అవనిగడ్డ, మచిలీపట్నం పెడన నియోజకవర్గాలకు ఎన్నికల సామాగ్రిని తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. నోబుల్ కాలేజీ వద్ద పోలీసులకు ఆ శాఖ ఉన్నతాధికారులు ఎన్నికల డ్యూటీలు వేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలకు కూడా ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు అధికారులు పటిష్ట బందోబస్తు నడుమ తరలిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామకు ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రిని అధికారులు పంపిణి చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది నందిగామ ఆర్డీవో కార్యాలయకు చేరుకుంది. నందిగామ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. నందిగామ నియోజకవర్గంలో 12 బూత్‌లు, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 10 బూత్‌లు ఏర్పటు చేశారు. నందిగామ నియోజకవర్గంలో 12 బూత్‌లలో 8,958 ఓటర్లు తమ ఓటు హక్కును వినిమెగించుకోనున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో మొత్తం 10 బూత్‌లలో 6,975 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతి మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పటు చేశారు.





కాగా ఈ నెల 27న (గురువారం) జరిగే రెండు పట్టభద్రులు, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగే పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నాం.

# రాష్ట్రానికి అన్ని రకాలుగా సహాయం అందించాలి: రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ఎస్ఎల్ బిసి ప్రమాద ఘటనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడికి వివరించానని తెలియజేశారు. మోదీతో గంటపాటు సిఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై ప్రధానితో రేవంత్ చర్చించారు. తెలంగాణలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు కేంద్ర సాయం చేయాలని, విభజన చట్టం లోని పెండింగ్ సమస్యలను పూర్తి చేయాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి అన్ని రకాలుగా సాయం అందించాలని కోరారు. కేంద్ర బడ్జెట్ లోనూ రాష్ట్రానికి కేటాయింపులు లేవని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని, మూసీ నది ప్రక్షాళనకు కేంద్రం సహకరించాలని, దీంతో పాటు రాష్ట్రంలోని చెరువుల పునరుద్ధరణకు ఆర్థిక సాయం చేయాలని రేవంత్ రెడ్డి మోడీని కోరారు.

# ఏపీ ప్రభుత్వం సెన్సేషనల్ డెసిషన్.. ఆ పని విధానంపై సర్వే..

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ప్రతి రంగంలోనూ కొత్తకొత్త ఆలోచలనతో ముందుకెళ్తోంది. "స్వర్ణాంధ్ర విజన్- 2047, బ్రాండ్ ఏపీ" లక్ష్యంగా దూసుకెళ్తోంది. పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు అందిస్తోంది. ప్రతి ఒక్కరికీ ఏదో ఓ మంచి చేయాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి అడుగులు వేస్తున్నారు. ఎన్నికల హామీ మేరకు అర్హులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు కల్పించేందుకు తాజాగా చర్యలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ మరింత విస్తరించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సంబంధించి తాజాగా సర్వే చేపట్టింది. ప్రతి ఇంట్లో 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉన్నవారి వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు సేకరిస్తున్నారు. టెక్నికల్ స్కిల్స్, విద్యార్హతలు సహా ప్రస్తుతం చేస్తున్న పనికి సంబంధించిన వివరాలనూ తెలుసుకుంటున్నారు. అలాగే వారికి వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలపై ఆసక్తి ఉందా, లేదా? అనే అంశాలనూ ఆరా తీస్తున్నారు. ఇప్పటికే వివిధ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ వర్క్ ఫ్రమ్ హోమ్‌లో ఉన్నవారి వివరాలు సైతం సేకరిస్తున్నారు. వారికి ఉన్న ఇబ్బందులు ఏంటి?, వర్క్ ఫ్రమ్ హోమ్‌లో వచ్చే సమస్యలు ఏంటి? అనే అంశాలనూ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు సైతం ఏపీ సర్కార్ సిద్ధం అవుతోంది. ఒకే ప్రాంతంలో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న 20 నుంచి 25 మందికి కలిపి సెంటర్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ప్రైవేటు భవనాలు అందుబాటులో ఉన్నాయా, లేదా? అనే అంశాన్నీ పరిశీలిస్తోంది. కాగా, మార్చి 10 వరకూ సర్వే చేసి అనంతరం డేటాను ప్రభుత్వానికి పంపనున్నారు ఉద్యోగులు.






# కాంగ్రెస్ లో అంతే...

హైదరాబాద్, ఫిబ్రవరి 26, అధికారంలో లేనప్పుడు కనీసం కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ఎటువంటి ప్రయత్నం చేయరు. అంతెందుకు తమకు తాము గెలిచేందుకు కూడా వారి సామాజికవర్గంతో పాటు చేసిన పనులు కూడా సహకరించవు. కానీ పార్టీ అధికారంలోకి రాగానే తమకు మంత్రి పదవులు కావాలంటూ గొంతు చించుకుంటారు. అది కాంగ్రెస్ లోనే సాధ్యం. పదేళ్ల పాటు గెలుపునకు దూరంగా ఉన్న నేతలు ఇప్పుడు అధికారంలోకి రాగానే తాము ఇరగదీసే నేతలమంటూ, తమకు అన్యాయం చేస్తున్నారంటూ సొంత పార్టీపైనే విమర్శలకు దిగడం విడ్డూరమన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అధికారంలోకి తీసుకు వచ్చేందుకు మీరు ఏం చేశారన్న ప్రశ్నకు మాత్రం వారి వద్ద సమాధానం ఉండదు.. 2004, 2009 ఎన్నికల్లో వరసగా సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచిన అంజనీకుమార్ యాదవ్ ఇప్పుడు సొంత పార్టీ పై విమర్శలకు దిగడం పై సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. 2014 నుంచి మళ్లీ ఆయన గెలవలేదు. అప్పుడు కాంగ్రెస్ గాలివాటంలో గెలిచిన అంజనీకుమార్ యాదవ్ కాంగ్రెస్ 2023 లో అధికారంలోకి రాగానే ఆయన కుమారుడికి రాజ్యసభ పదవిని ఇప్పించుకున్నారు. ఇప్పుడు ఆయనలో మళ్లీ అసంతృప్తి తలెత్తింది. అందుకు కారణం తనకు మంత్రి పదవి ఇవ్వడం లేదనే. ఒకే ఇంట్లో ఇంతమందికి పదవులు ఇచ్చుకుంటూ పోతే ఎలా అని కాంగ్రెస్ శ్రేణులే ప్రశ్నిస్తున్నాయి. అంత ఓటు బ్యాంకు ఉన్న నేత అయితే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో ఒక్క సీటును కూడా ఎందుకు కాంగ్రెస్ కు తెచ్చి పెట్టలేకపోయారని కొందరు కాంగ్రెస్ కార్యకర్తలే ప్రశ్నిస్తున్నారు... వనపర్తి మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి కూడా అంతే. ఆయన 2014లో వనపర్తి నుంచి గెలిచారు. తర్వాత ఆయన ఇక గెలవలేదు. కానీ సొంత పార్టీ ఎమ్మెల్యేపైనే ఆయన విమర్శలకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మేఘారెడ్డి పై అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. చిన్నారెడ్డి సీనియర్ లీడర్. అయితే ఆయన పార్టీలో చర్చించాల్సిన అంశాలు మీడియా సమావేశం పెట్టి మరీ సొంత పార్టీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడాన్నిపలువురు తప్పుపడుతున్నారు. కేవలం పదవుల కోసమే పార్టీ నాయకత్వాన్ని బ్లాక్ మెయిల్ చేసే ఉద్దేశ్యంతో ఈ సీనియర్లు ప్రయత్నిస్తున్నారని, కాంగ్రెస్ లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ కావడంతో వీరు ఎన్ని మాటలు మాట్లాడినా వీరిపై చర్యలు ఉండవు. ప్రజలు తిరస్కరించిన నేతలు తమకు దొడ్డిదారిన పదవులు కావాలంటూ పార్టీ నాయకత్వాన్ని బెదిరించడంతో పాటు పార్టీ ప్రతిష్ఠను దిగజార్చడం ఎంత వరకూ సబబని పలువరు కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నాయితెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వేరే ప్రతిపక్షం అక్కర్లేదు. ఆ పార్టీ నేతలే విమర్శిస్తున్నారు. సీనియర్లు అలుగుతారు. బహిరంగ ఆరోపణలు చేస్తారు. ఈ స్థాయిలో వేరే పార్టీ నేతలు కూడా చేయబోరు. అందుకే కాంగ్రెస్ నిత్యం కుమ్ములాటలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందనే ఆరోపణలు వినిపిస్తుంటాయి. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డి వనపర్తిలో మాట్లడుతూ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. ఏకంగా క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడే క్రమశిక్షణ తప్పారని కొందరంటే, ఉన్నది ఉన్నట్లు ధైర్యంగా మాట్లడారని మరికొందరంటున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని సొంత పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వంపైనే తీవ్ర ఆవేదనతో మండిపడ్డారు చిన్నారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్న విధానం అద్దం పడుతోందని ఆరోపించారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డితో 90లక్షల రూపాయలు ఖర్చుపెట్టించారని అన్నారు. ఓట్లు కొనుగోలు చేసే క్రమంలో ఎంపీటీసిలకు, జడ్పిటిసిలకు ఒక్కొక్కరికి 5 నుంచి 10లక్షలు జీవన్ రెడ్డితో ఇప్పించి నిండా ముంచేశారని కామెంట్స్ చేశారు. చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రధాన ప్రతిపక్షం అయిన బిఆర్ఎస్‌కు ఆయుధంగా మారాయి. ఇదే అంశంపై మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీష్ రావు ఎక్స్ వేదికగా చిన్నారెడ్డి వీడియోను పోస్ట్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కార్నర్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం.. పోలీసు రాజ్యమైంది, మా కార్యకర్తల నుంచి నాయకుల దాకా అక్రమ కేసులు, వేధింపులు సర్వసాధారణమైపోయాయి. ఈ ఆరోపణలు వాస్తవమని కాంగ్రెస్ నాయకుడైన చిన్నారెడ్డి వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతున్నది. అని హరీష్ రావు మండిపడ్డారు. ఆయన పోస్టు చేసిన పోస్టులో ఏముందంటే...'పోలీసులు కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఇంటి కావలికారుల్లాగా పని చేస్తున్నారు. ఎమ్మెల్యే కేసు పెట్టమంటే పెట్టాలె, తీసేయమంటే తీసేయాలె అనే స్థాయికి దిగజారారు. గతంలో ఎన్నడూ ఒక ఎమ్మెల్యేకు అధికారులు ఇంతగా భయపడిన దాఖలాలు లేవు. నా 46ఏండ్ల రాజకీయ జీవితంలో ఇంత

## సొంత పార్టీపైనే విమర్శలు

దారుణంగా పోలీసులు, అధికారులు ఎన్నడూ ప్రవర్తించలేదు" అని చిన్నారెడ్డి బహిరంగంగా ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కొందరు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని బీఆర్ఎస్ ముందు నుంచి చెబుతున్నది నిజమేనని నాడు జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, నేడు వనపర్తిలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు తేటతెల్లం చేస్తున్నాయి.రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులు, అధికారుల తీరు ఇట్లా ఉంటే, రేవంత్ రెడ్డి నాయకత్వంలో నోట్ల రాజకీయం నగ్న తాండవం చేస్తోందని చిన్నారెడ్డే అంగీకరించారు.మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డితో రూ.90 కోట్లు ఖర్చు పెట్టించారని, ఓట్లు కొనుగోలు చేసే క్రమంలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు 5నుంచి 10లక్షల వరకు ఇస్తామని హామీ ఇచ్చి, రెండున్నర లక్షలు మాత్రమే ఇచ్చారని చిన్నారెడ్డి చెప్పడం బీఆర్ఎస్‌కు మంచి అస్త్రం ఇచ్చినట్టు అయింది. చిన్నారెడ్డి చేసిన కామెంట్స్‌ను హరీష్ పోస్టు చేస్తూ..."ఈడీలు, సీబీఐలు, ఐటీలు, ఎన్నికల్ కమిషన్లు ఎందుకు ఈ విషయంపై నోరు మెదపడం లేదు? సుమోటోగా తీసుకొని కేసులు ఎందుకు పెట్టడం లేదు? బీఆర్ఎస్ నాయకులపై నిరాధారమైన కేసులు పెట్టటంలో చూపించే అత్యుత్సాహం ఆధారాలున్నా, స్వయంగా క్యాబినెట్ ర్యాంకులో ఉండి, ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ నాయకుడే చెబుతున్నా ఎందుకు పెట్టడం లేదు? కాంగ్రెస్ మార్కు ప్రజాపాలన, రాజ్యాంగ పరిరక్షణ అంటే ఇదేనా? రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ ఏ విధంగా సమర్థిస్తారు? ఏం సమాధానం చెబుతారు? బడే భాయ్, ఛోటే భాయ్ బంధానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి? బిజేపీ, కాంగ్రెస్ చీకటి ఒప్పందానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? వెంటనే కేసులు పెట్టి, విచారణ జరపాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం." అని సోషల్ మీడియా వేదికగా సవాల్ చేశారు. ఇలా చిన్నారెడ్డి చేసిన కామెంట్స్‌ను ఆయుధంగా చేసుకొని రేవంత్ రెడ్డి సర్కాను మాజీ మంత్రి బిఆర్ ఎస్ నేత హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. మాపై కేసులు పెట్టి, అరెస్టులు చేసే రేవంత్ రెడ్డి , ఇప్పుడు తమ పార్టీ సీనియర్ నేత బహిరంగంగా చేసిన ఆరోపణలపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మీపార్టీలో ఓట్లు కొనేందుక కోట్లు ఖర్చు చేసారని మీ పార్టీ నేత చెబుతుంటే ఎందుకు కేసులు కట్టరని నిలదీశారు. బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోరని డిమాండ్ చేసారు హరీష్ రావు.

# తెలంగాణలో విచిత్ర వాతావరణం

హైదరాబాద్, ఫిబ్రవరి 26,తెలంగాణలో భిన్నమైన వాతావరణం నెలకొంది. ఉదయం పూట చలి, పది గంటల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. గత కొద్ది రోజుల నుంచి ఇదే పరిస్థితి నెలకొంది. మరో మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మార్చి నెల వస్తుండటంతో ఎండల తీవ్రత మరింత ఎక్కువవుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో ప్రజలు ఉదయం ఎనిమిది గంటలు దాటితే బయటకు రావడానికి భయపడిపోతున్నారు. సాయంత్రం ఆరు గంటల వరకూ ఉష్ణోగ్రతల తీవ్రత తగ్గడం లేదు.. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే సాధారణ ఉష్ణోగ్రతలు కంటే రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం 35 నుంచి 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రధానంగా ఆదిలాబాద్, మంచిర్యాల, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయి. కరీంనగర్ జిల్లాలోనూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు.రానున్న కాలంలో ఉష్ణోగ్రతలు మరింతగా పెరుగుతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఎండల తీవ్రత గతంలో కంటే ఎక్కువగా ఉంటుందన్న అంచనాలు వినపడుతున్నాయి. ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని, లేకుంటే వడదెబ్బ తగిలే అవకాశముందని కూడా హెచ్చరికలు జారీ అవుతున్నాయి. వృద్ధులు, చిన్నారులు ఎండలకు బయటకు రాకుండా ఉండటమే మంచిదని సూచిస్తున్నారు. విద్యాసంస్థలకు కూడా ఒంటిపూట నిర్వహించాలన్న డిమాండ్ వినిపడుతుంది. పరీక్షల సమయంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు వైద్యులు సూచిస్తున్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# రంగంలోకి మార్కోస్..

## కీలకం కానున్న 40 మీటర్లు

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 26,ఎస్ఎల్బీసీటన్నెల్ ప్రమాదం జరిగి నాలుగు రోజులు గడిచిపోయింది. ఈనెల 22న టన్నెల్ ప్రమాదం చోటు చేసుకోగా.. ఐదు రోజులుగా 8 మంది కార్మికులు లోపలే చిక్కున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. టన్నెల్ బోరింగ్ మిషన్ వద్ద పరిస్థితిని అంచనా వేయడానికి 34 మందితో కూడిన సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్‌ల ప్రత్యేక బృందం మంగళవారం సొరంగంలోకి వెళ్లింది. ప్రస్తుతం అక్కడ తక్షణ సహాయక చర్యలకు పరిస్థితులు అనుకూలంగా లేనట్లు వారు అంచనా వేశారు. ముఖ్యంగా 13.85 కిలోమీటర్ల పొడవైన సొరంగంలో చివరి 40 మీటర్లు సహాయ చర్యలకు సవాల్‌గా మారినట్లు తెలిసింది.టన్నెల్‌లో 15 అడుగుల ఎత్తులో10 వేల క్యూబిక్ మీటర్ల బురద ఉందని ఇంజినీర్లు అంచనా వేశారు. ఆ బురదను బయటికి తీసేందుకు కన్వేయర్ బెల్ట్‌కు మరమ్మతులు చేస్తున్నారు. సొరంగం చివరలో పైకప్పు నుంచి పెద్ద ఎత్తున మట్టి పడుతుండటం.. సొరంగం దిగువన 15 అడుగుల ఊబిలాంటి బురద ఉండటం, అక్కడ కారు చీకటి, సరైన గాలి లేకపోవటం సహాయ చర్యలకు ఆటంకం కలిగిస్తోంది. అధునాతన కెమెరాలు, పరికరాలు కూడా పని చేయటం లేదు. సొరంగంలో 12వ కి.మీ. దాటిన తర్వాత బురద, నీళ్లలో నడిచి వెళ్లాల్సి ఉండటంతో రెస్క్యూ టీమ్స్ ఇబ్బంది పడుతున్నాయి.టన్నెల్‌లో సరిగ్గా 13.85 కిలోమీటర్ల పొడవున్న సొరంగం చివరి భాగంలో పైకప్పు కూలి ప్రమాదం చోటు చేసుకుంది.

ఆ ప్రాంతంలో ప్రత్యేక బృందంతో అన్వేషించాలని ప్రభుత్వం భావిస్తోంది. కార్మికులను రక్షించేందుకు నేడు ఆపరేషన్ మార్కోస్ చేపట్టనున్నారు. నేల, నీరు, ఆకాశం... ఎక్కడైనా, ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా సహాయక చర్యలకు దిగే సత్తా ఉన్న ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్ సభ్యులనే మార్కోస్‌గా పిలుస్తారు. కార్గిల్‌తోపాటు కశ్మీర్ తదితర ప్రాంతాల్లో ప్రతికూల పరిస్థితుల్లో ఫలితాలను సాధించిన చరిత్ర ఆ టీంకు ఉంది. మార్కోస్‌తో పాటుగా బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్(బీఆర్వో) కూడా రంగంలోకి దిగనుంది. గుట్టలు, పర్వత ప్రాంతాల్లో సొరంగాలు నిర్మాణం, నిర్వహణ రికార్డు బీఆర్వోకు ఉంది.టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ ఘటనపై త్వరలో పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామన్నారు. అనుకోకుండా జరిగిన ఘటనపై ప్రతిపక్షాలు నీచ రాజకీయాలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

# ఎల్ ఆర్ ఎస్ తో 5 లక్షల మందికి లబ్ధి

హైదరాబాద్, ఫిబ్రవరి 26, )తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అనధికార లేఅవుట్లు, అందులోని ప్లాట్ల క్రమబద్ధీకరణ మరోసారి లేఅవుట్ రెగ్యులేషన్ స్కీమ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం నుంచి 25 శాతం స్పెషల్ డిస్కౌంట్ కూడా ప్రకటించారు. ఈ ఏడాది మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ ఫీజుతో పాటు ఓపెన్ స్పేస్ ఛార్జీలు చెల్లిస్తే ఈ డిస్కౌంట్ వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. కాగా, ఈ పథకం ద్వారా కొత్తగా మరో 5 లక్షల మందికి లబ్ధి చేకూరే ఛాన్స్ ఉంది. రాష్ట్రంలో స్థలాల క్రమబద్ధీకరణకు తొలిసారిగా 2020లో ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆ సమయంలో 25.67 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వివిధ కారణాలతో వచ్చిన అప్లికేషన్లలో ఇప్పటివరకు సుమారు 9 లక్షల దరఖాస్తులను మాత్రమే పరిష్కరించగలిగారు.ఒకేసారి పరిష్కరించేందుకు 25 శాతం స్పెషల్ డిస్కౌంట్ ఇస్తూ ఇటీవల రేవంత్ ప్రభుత్వం ఓటీఎస్‌ను ప్రకటించింది. ఇదే కాకుండా ఏదైనా లే అవుట్‌లో 10 శాతం స్థలాలు మాత్రమే అమ్ముడై.. మిగతా 90 శాతం ఖాళీగా ఉన్న ప్లాట్లకు కూడా నిర్ధారిత ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకునే ఛాన్స్ కల్పించారు. దీనివల్ల దాదాపు 5 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇలాంటి స్థలాలను కొన్నవారు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులకు వెళ్లి నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని చెప్పారు. ఇక ఎల్ఆర్ఎస్ అప్లికేషన్లలో ప్రస్తుతం 16 లక్షల వరకు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటి విస్తీర్ణం ఆధారంగా ఎంత ఫీజు చెల్లించాలన్నది ఆటోమేటెడ్‌గా నిర్ధరణ కానుంది. అందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేసింది.ఈ మేరకు అప్లికేషన్ చేసుకున్న వ్యక్తి ఫోన్‌కు లింకును పంపుతారు. దాన్ని ఓపెన్ చేసి ఆన్‌లైన్ ఫీజు చెల్లించిన వారి స్థలాన్ని అధికారులు తనిఖీ చేశారు. అన్నీ కరెక్టుగా ఉన్నాయనుకుంటే ప్రోసీడింగ్స్ ఇస్తారు. దాంతో స్థల క్రమబద్ధీకరణ పూర్తవుతుంది. ప్రభుత్వ భూముల సర్వే నంబర్లను, నీటి వనరులకు 200 మీటర్ల పరిధిలో ఉన్న భూముల సర్వే నంబర్లను అధికారుల ఇప్పటికే ఆన్‌లైన్ చేశారు. పెండింగ్ అప్లికేషన్లలో ఈ నంబర్లుంటే వాటిని పక్కన పెడతారు. ఇలాంటి స్థలాలు మొత్తం అప్లికేషన్లలో 5 శాతం వరకు ఉండవచ్చని అంచనా. ఇవిపోను మిగతావన్నీ సవ్యంగా ఉంటే.. మరోసారి క్షేత్రస్థాయి పరిశీలన అవసరం లేదని అధికారుల భావిస్తున్నారు. వచ్చే వారం నుంచి ఈ ప్రక్రియ ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

### వారణాసి విమానం ఆలస్యం..ప్రయాణికులు అందోళన

రంగారెడ్డి,శంషాబాద్ డొమెస్టిక్ ఎయిర్ పోర్ట్ లో ప్రయాణీకులు ఆందోళనకు దిగారు. వారణాసి వెళ్లేందుకు భక్తులు ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. బోర్డింగ్ పాస్ తీసుకొని లోపలికి వెళ్లారు. చివరి నిమిషంలో ఫ్లైట్ ఆలస్యం అంటూ ప్రకటించారు. దీంతో ప్రయాణికుల ఆగ్రహం వ్యక్తం చేసారు. స్పైస్ జెట్ ఎయిర్ లైన్స్ సిబ్బంది తో వాగ్వాదానికి దిగారు. ఎయిర్లైన్స్ సిబ్బంది సమాధానం చెప్పడంలేదు. ఉదయం 10 గంటలకు వెళ్లాల్సిన విమానం మధ్యహ్నం వెళ్ళాక పోవడం తో మండిపడ్డారు. వేయిల రూపాయలు పెట్టి టికెట్లు కొనుగోలు చేసామని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రయాగ్ రాజ్ లో పుణ్య స్నానాలు ఆచరించడం చివరి రోజు కావడంతో ప్రయాణీకులు బారులు తీరారు. 48 వేల రూపాయలు పెట్టిన ఒక్కొక్క టికెట్స్ కొనుగోలు చేసామంటున్నారు ప్రయాణీకులు. మమ్మల్ని పట్టించుకొనే నాదుడు లేడంటూ ఎయిర్ పోర్ట్ లో హంగామా సృష్టించారు. ప్రత్నామ్యాయ ఎర్పాట్లు చేయాలని డిమాండ్ చేసారు.


# చిన్నారుల ట్రాఫికింగ్

## గాంధీనగర్ టూ హైదరాబాద్,

హైదరాబాద్, ఫిబ్రవరి 26, చిన్న పిల్లలతో వ్యాపారం చేసే ముఠాలు ఈ మధ్య కాలంలో రెచ్చిపోతున్నాయి. సంతానం లేని దంపతుల అవసరాన్ని ఆసరాగా తీసుకొని చేయకూడని నీచమైన పనులు చేస్తున్నారు కొందరు కేటుగాళ్లు. ఇలాంటి వారంతా ముఠాలుగా ఏర్పడి పెద్ద పెద్ద నెట్‌వర్క్‌లను ఫామ్ చేసి అప్పుడే పుట్టిన పసికందులను కిడ్నాప్ చేస్తూ దందాలు సాగిస్తున్నాయి. చైతన్యపురి పోలీసుల, మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులతో కలిసి ఓ స్టింగ్ ఆపరేషన్ చేశారు. ఈ ఆపరేషన్‌లో సంచలనం సృష్టించిన ఓ చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా గుట్టు రట్టు అయింది. అంతర్‌రాష్ట్ర గ్యాంగ్‌కు చెందిన 11 మందిని రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. అప్పుడే పుట్టిన శిశువులను తీసుకొచ్చి అవసరమైన తల్లిదండ్రులకు అమ్మకాలు చేస్తున్నారు. అప్పుడే పుట్టిన నలుగురు పిల్లల అమ్మకాలు చేయనీయకుండా అడ్డుకున్నారు. వీళ్లంతా కలిసి ఓ నెట్‌వర్క్‌గా ఏర్పడి వివిధ రాష్ట్రాల్లో టీంలను ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు తాజాగా గుజరాత్ నుంచి పిల్లలను తీసుకొచ్చి అమ్మకాలు సాగించారు. విషయం ముందే తెలుసుకున్న పోలీసులు స్టింగ్ ఆపరేషన్ చేపట్టారు. అంతే ముఠా గుట్టు వీడింది. వీళ్లతోపాటు చట్ట విరుద్ధంగా పిల్లలను కొంటున్న తల్లిదండ్రులను కూడా అరెస్టు చేశారు. ఈ ముఠాకు చెందిన వారు గుజరాత్‌లో పిల్లల్ని పోషించలేని తల్లిదండ్రులను పట్టుకుంటారు. వారికి డబ్బులను ఎర చూపించి అప్పుడే పుట్టిన పిల్లల్ని కొనుక్కొని తీసుకొస్తారు. హైదరాబాద్‌లో ఉన్న ముఠా సభ్యులు ముందుగానే ఇక్కడ కొనే వ్యక్తులను గుర్తించి వారితో మాట్లాడి పెడతారు. అలా తీసుకొచ్చిన బిడ్డల్ని వాళ్లకు ఇచ్చి డబ్బులు తీసుకుంటారు. గుజరాత్ నుంచి తీసుకొచ్చే ఆడ శిశువును రెండున్నర లక్షలకు, మగ శిశువు అయితే నాలుగున్నర లక్షల రూపాయలకు అమ్ముతున్నారు. ముందుగా కొంత డబ్బులు ఇచ్చిన తర్వాతే వీళ్లకు బిడ్డల్ని తీసుకొచ్చి ఇస్తారు. గుజరాత్ నుంచి హైదరాబాద్ వరకు ఇదో పెద్ద నెట్‌వర్క్ అనిపోలీసులు చెబుతున్నారు. ఇంకా ఇందులో ఉన్న వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు అంటున్నారు. ప్రస్తుతం చిక్కిన వారిని విచారించి మరిన్ని వివరాలు రాబడతామన్నారు. చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పార్కులు, సినిమా థియేటర్లు వంటి జన సంచారం ఎక్కువగా ఉండే పబ్లిక్ ప్లేసుల్లో ఈ ముఠాలు తిరుగుతుంటాయని తెలిపారు. ఒంటరిగా ఉండే చిన్న పిల్లల్ని టార్గెట్ చేసి ఎత్తుకుపోతుంటారని.. వేరే రాష్ట్రాల్లో ఆ పిల్లల్ని విక్రయిస్తుంటారని తెలిపారు. కాబట్టి పిల్లల్ని ఒంటరిగా వదలొద్దని.. వారిపై ఓ కన్నేసి ఉంచాలని సూచిస్తున్నారు. మరీ ముఖ్యంగా జన సంచారం ఎక్కువగా ఉండే పబ్లిక్ ప్లేసుల్లో అపరిచత వ్యక్తులకు పిల్లల్ని ఆడించేందుకు ఇవ్వొద్దని పోలీసులు చెబుతున్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

# సమీపిస్తున్న గవర్నర్ డెడ్‌లైన్..
# ఆయుధాలు అప్పగిస్తున్న మణిపూర్ ప్రజలు

ఇంఫాల్: మణిపూర్‌లోని కొండ, లోయ ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా ఆయుధాలు అప్పగించాలన్న గవర్నర్ అజయ్ కుమార్ భల్లా పిలుపునకు వారు స్పందిస్తున్నారు. దోచుకున్న, చట్టవిరుద్ధంగా కలిగిన ఆయుధాలను ప్రజలు పెద్ద సంఖ్యలో సరెండర్ చేస్తున్నారు. ఫిబ్రవరి 25 నాటికి 12 సీఎంజీ గన్స్, .303 రైఫిల్స్ 2, 2 ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, 4 ఎస్‌బీబీఎల్ రైఫిల్స్, .303 రైఫిల్స్ మ్యాగజైన్‌లు 2,



సీఎంజీ గన్ మ్యాగజైన్‌లు 12, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్ మ్యాగజైన్‌లు 2, ఒక ఐఈడీ, .303 రైఫిల్స్‌కు సంబంధించిన 33 లైవ్ రౌండ్లు, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్‌కు సంబంధించిన 32 లైవ్ రౌండ్లు, ఎస్‌బీబీఎల్ రైఫిల్స్‌కు సంబంధించిన 5 లైవ్ రౌండ్లను ప్రజలు అప్పగించారు. ఇంఫాల్‌లోని భద్రతా దళాలు వీటిని మీడియా ముందు ప్రదర్శించారు.కాగా, మణిపూర్‌లో ఏడాదిన్నరకుపైగా మైతీ, కుకీ జాతుల మధ్య ఘర్షణలు జరిగాయి. వందలాది మంది మరణించగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. చివరకు ఫిబ్రవరి 9న సీఎం బిరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. అక్కడి పరిస్థితుల దృష్ట్యా ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను కేంద్రం విధించింది.మరోవైపు ఫిబ్రవరి 20న గవర్నర్ అజయ్ కుమార్ భల్లా కీలక ప్రకటన చేశారు. లూటీ చేసిన, చట్టవిరుద్ధంగా కలిగిన ఆయుధాలను వారం రోజుల్లో ప్రజలు స్వచ్ఛందంగా అప్పగించాలని పిలుపునిచ్చారు. ఆయుధాలు సరెండర్ చేసిన వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు ఉండవని హామీ ఇచ్చారు. గడువు తర్వాత ఆయుధాలు కలిగి ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ఝరా సంగం ఆలయంలో బారులు తీరిన భక్తులు

సంగారెడ్డి:దక్షిణ కాశీగా పేరు గాంచిన సంగారెడ్డి జిల్లా ఝరా సంగం మండల కేంద్రం లోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయం లో శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.ఝరాసంగం కేతకి ఆలయలోని పార్వతి సహిత శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి దర్శనానికి భక్తులు శివరాత్రి పర్వదినాన తెల్లవారు జామునుంచే బారులు తీరతారు.అమృత గుండంలో స్నానాలు ఆచరించి, గర్భగుడిలోని శివలింగానికి అభిషేకం చేస్తూ భక్తులు స్వామి వారి దర్శనం చేసుకున్నారు.ఈ ఆలయానికి ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ల నుండి భక్తులు భారీగా తరలి వస్తున్నారు.ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ అధికారులు చలువ పందిరి వేసి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. మొగిలి పూలతో స్వామి వారికి పూజలు చేయడం ప్రత్యేకత, కాగా ఇక్కడి భక్తుల అమృత గుండం లో స్నానం ఆచరిస్తే సర్వ రోగాలు నివారణ జరుగుతుందని, ఇక్కడి అమృత గుండం లో ప్రసాదం వదిలి పెడితే కాశి కి చేరుతుందని ప్రతీతి.సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం, ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది ని నియమించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా పోలీసులు బందోబస్త్ ను ఏర్పాటు చేశారు.శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని, ఆలయ పరిసరాలను మొత్తం రంగులతో ముస్తాబు చేశారు.రంగు రంగుల విద్యుత్ దీపాలతో ఆలయం మొత్తం అలంకరించారు

# ఆ రెండు పథకాలకు గ్రీన్ సిగ్నల్

విజయవాడ, ఫిబ్రవరి 26 ఏపీ ప్రజలకు మంత్రి నారా లోకేష్ గుడ్ న్యూస్ చెప్పారు. ఏకంగా రెండు పథకాలను అమలు చేసే విషయంపై నారా లోకేష్ శాసనమండలిలో ప్రకటించడం విశేషం. ఎప్పుడెప్పుడా అంటూ ఏపీ ప్రజలు సూపర్ సిక్స్ పథకాల కోసం ఎదురుచూపులు చూస్తున్న సమయంలో, నారా లోకేష్ చేసిన ప్రకటన పెద్ద ఊరట నిచ్చిందని చెప్పవచ్చు. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని, వైసీపీ విమర్శలు గుప్పిస్తున్న తరుణంలో లోకేష్ ప్రకటనతో ఆ విమర్శలకు ఫుల్ స్టాప్ పడినట్లే.ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే హామీని గుప్పించి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే దీపం పథకం 2.నీ మినహాయించి మరే పథకం ప్రారంభం కాకపోవడంతో ప్రజలు సైతం ప్రభుత్వ ప్రకటనల కోసం ఎదురుచూపులు చూస్తున్న పరిస్థితి. అయితే ప్రభుత్వం ఏర్పడిన ఉంటేనే వరదలు రావడంతో, ప్రభుత్వ నష్టపోయిన రైతులను ఆదుకుంది. అంతేకాదు గ్రామీణ ప్రాంతాలలో రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి, గుంతలు లేని రాష్ట్రంగా గుర్తించబడేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది.ఓ దశలో సీఎం చంద్రబాబు సైతం గత ప్రభుత్వం చేసిన అరాచకంతో ప్రజలకు త్వరగా సూపర్ సిక్స్ పథకాలను అందించలేక పోతున్నామని నిట్టూర్చారు. అలాగే ఎట్టి పరిస్థితుల్లో తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ సైతం ఇచ్చారు. ఇటువంటి సమయంలో వైసీపీ, కాంగ్రెస్ పార్టీ లు సూపర్ సిక్స్ ఎక్కడ అంటూ సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటం పెట్టే ప్రయత్నాలకు పూనుకున్నాయి. అందుకే శాసనమండలిలో మంత్రి నారా లోకేష్ సూపర్ సిక్స్ పథకాలపై మంగళవారం కీలక ప్రకటన చేశారు.తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15 వేలు అందించనున్నట్లు, అలాగే రైతన్నలకు అండగా నిలిచేందుకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి ఏడాదికి రూ. 20 వేలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైందంటూ లోకేష్ ప్రకటించారు. ఈ రెండు పథకాలను ఏప్రిల్, మే నెలలో ప్రారంభిస్తామని, అర్హత గల ప్రతి లబ్ధిదారునికి ప్రయోజనం చేకూరుస్తామన్నారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పాలన సాగిస్తుందని, ప్రజలకు మేలు చేకూర్చేందుకు ప్రభుత్వం వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని లోకేష్ అన్నారు.గత ప్రభుత్వం పింఛన్ నగదు పెంపుపై దోబూచులాడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట మేరకు పింఛన్ నగదును పెంచిందని లోకేష్ శాసనమండలిలో తెలిపారు. మొత్తం మీద ఏప్రిల్, మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు రాష్ట్రంలో అమలు కానున్నట్లు లోకేష్ ప్రకటనతో క్లారిటీ వచ్చింది. సూపర్ సిక్స్ లో ఈ పథకాలు అమలైతే, మూడు పథకాలు అమలులోకి వచ్చినట్లుగా భావించవచ్చు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో తల్లికి వందనం ప్రారంభం కానుండగా, ఆ సమయంలో పథకం అమలు కావడమే మంచిదిగా ప్రజలు భావిస్తున్నారు. అలాగే అన్నదాత సుఖీభవ స్కీమ్ కూడా ప్రారంభం కానున్నట్లు లోకేష్ చెప్పడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 15 వేల మంది ఉద్యోగుల సర్దుబాటు షురూ...

నెల్లూరు, ఫిబ్రవరి 26, ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయాల్లో అదనపు సిబ్బంది లెక్క తేలింది. రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాల్లో 15,498 మంది సిబ్బంది అదనంగా ఉన్నట్టు గుర్తించారు. సచివాలయాల్లో జనాభా ప్రాతిపదికన ఎంత మంది పనిచేయాలో ఇప్పటికే ఖరారు చేవారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల్లో అదనంగా ఉన్న సిబ్బందిని గుర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో 12,126 మంది అదనంగా ఉండగా, పట్టణ ప్రాంతాల్లోని వార్డు సచివాలయాల్లో 3,372 మంది ఉన్నారు.సచివాలయ సిబ్బందిని వారి ఆసక్తి మేరకు విధులు అప్పగించాలని ప్రభుత్వం భావిస్తోంది. మిగిలిన సచివాలయ ఉద్యోగులను డిప్యూటేషన్‌పై ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేస్తారు. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తోంది. మరోవైపు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేయడంపై ఉద్యోగులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేయడంతో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమన్వయం

చేసి వాటిని

పరిష్కరించేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తారు.ప్రస్తుతం గ్రామ సచివాలయాల్లో అదనంగా పనిచేస్తున్న ఉద్యోగుల్లో డిజిటల్ అసిస్టెంట్లు 173, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు 414, గ్రామ మహిళా పోలీసులు 2107మంది, వీఆర్వోలు 2899, గ్రామ సర్వేయర్ అసిస్టెంట్లు గ్రేడ్ 3- 4,722, అగ్రికల్చర్ హార్టి కల్చర్, సెరి కల్చర్ అసిస్టెంట్లు 1154, ఎనర్జీ అసిస్టెంట్లు 405, వెటర్నరీ, ఫిషరీస్ అసిస్టెంట్లు 252 మంది ఉన్నారు.పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వార్డు సచివాలయాల్లో వార్డు వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్యదర్శులు 37, మహిళా పోలీసులు 913, వార్డు రెవిన్యూ కార్యదర్శులు 1006, వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శులు 1336, వార్డు, ఎనర్జీ కార్యదర్శులు 80 మంది ఉన్నారు. వీరిలో ఇప్పటికే కొందరిని పట్టణ ప్రణాళిక శాఖకు తరలించారు.గ్రామ, వార్డు సచివాలయాలను మూడు క్యాటగిరీలుగా విభజించారు. 2500లోపు జనాభా ఉన్న సచివాలయాలను ఏ క్యాటగిరీలో, 2501 నుంచి 3500 లోపు జనాభాను బీ క్యాటగిరీగా, 3501పైగా జనాభా ఉన్న వాటిని సీ క్యాటగిరీలో చేర్చారు. 2500లోపు జనాభా ఉంటే ఆరుగురు ఉద్యోగుల పనిచేయాల్సి ఉంటుంది.రాష్ట్ర వ్యాప్తంగా 3015 గ్రామ సచివాయాలు, 547 వార్డు సచివాలయాలు ఉన్నాయి. మొత్తం 3562 సచివాలయాల్లో 2500లోపు జనాభా ఉంది.2501 నుంచి 3500 జనాభా ఉన్న సచివా?లయాలకు ఏడుగురు సిబ్బందిని కేటాయిస్తారు. ఈ విభాగంలో 3,884 గ్రామ సచివాలయాలు, 1504 వార్డు సచివాలయాలతో కలిపి మొత్తం 5,388 ఉన్నాయి.3501కు పైగా జనాభా ఉన్న సచివాలయాల్లో8మంది సిబ్బందిని నియమిస్తారు. ఈ విభాగంలో 4,263 గ్రామ సచివాలయాలు, 1791 వార్డు సచివాలయాలు ఉన్నాయి. సీ క్యాటగిరీలో మొత్తం 6054 సచివాలయాలు ఉన్నాయి.ఏపీలో ప్రస్తుతం 11,162 గ్రామ సచివాలయాలు, 3841 వార్డు సచివాలయాలు ఉన్నాయి. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 15,004 సచివాలయాలను వైసీపీ హయంలో ఏర్పాటు చేశారు.

# జీవీరెడ్డి బాటలో మరింత మంది...?



విజయవాడ, ఫిబ్రవరి 26, టీడీపీ అధిష్టానంపై కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారా? ధిక్కార స్వరం వినిపించే సమయం కోసం ఎదురు చూపుల్లో ఉన్నారా? ఆ ప్రభావమే జీవీ రెడ్డి రాజీనామాతో బహిర్గతమైందా? వైసీపీ దారిలో టీడీపీ వెళ్తుందని కార్యకర్తల కామెంట్స్ వెనుక అసలు కారణం ఏమిటి? పాలన తప్ప కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్న విమర్శలలో వాస్తవమెంతఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా జీవీ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. టీడీపీ అధికారంలో లేని సమయంలో వైసీపీ తన విమర్శలతో ముచ్చెమటలు పట్టించిన వారిలో జీవీ రెడ్డి ఒకరు. జీవీరెడ్డి లైన్ దాటకుండా విమర్శలు గుప్పిస్తారని, అదే ఆయనకు పార్టీలో సుస్థిర స్థానం కల్పించిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అందుకే సీఎం చంద్రబాబు కూడా జీవీరెడ్డికి ప్రాధాన్యత కల్పిస్తూ, ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా నియమింపజేశారు. అలా భాధ్యతలు స్వీకరించారో లేదో ఛైర్మన్ స్థాయిలో ఆయన పూర్తి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఈ దశలో ఎండీగా ఉన్న దినేష్ ఐఏఎస్ కు జీవీ రెడ్డికి విభేధాలు వచ్చాయని టాక్. అందుకే నిరంతరం ఏపీ ఫైబర్ నెట్ వార్తల్లో నిలుస్తూ వచ్చింది.ఆ విభేధాల కారణంగానే జీవీ రెడ్డి రాజీనామా చేశారన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ ఇక్కడ అందరికీ వస్తున్న ఏకైక డౌట్ ఒక్కటేనట. ఏపీ ఫైబర్ నెట్ లో వివాదం ఉంటే, చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి. కానీ ఏకంగా టీడీపీ సభ్యత్వానికి కూడా జీవీ రాజీనామా చేయడమే సంచలనంగా మారింది. ఇదే టీడీపీకి పెద్ద మైనస్ అయిందని విశ్లేషకుల అభిప్రాయం. జీవీ రాజీనామా చేసిన వెంటనే వైసీపీ పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుందని అందరూ భావించారు. కానీ ఇక్కడ అంతా వ్యతిరేకంగా సాగింది. టీడీపీకి కరడుగట్టిన సైనికులు సోషల్ మీడియాలో మంచి పని చేశారు జీవీ రెడ్డి అన్నా అంటూ మారుమ్రోగించారు. అంతేకాదు టీడీపీకి వైసీపీ గతేనంటూ సీరియస్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ కామెంట్స్ వెనుక పెద్ద కారణమే ఉందట.రెడ్డి లాంటి నిజాయితీ పరుడైన నాయకుడికి పార్టీ అండగా ఉండలేదన్నది కార్యకర్తల మనోగతం. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు తీరున జీవీ రాజీనామాతో అధిష్టానం అలర్ట్ అయినా అప్పటికే జరిగే నష్టం జరిగిందని కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఎండీ దినేష్ ను బదిలీ చేసినప్పటికీ, ఇదే పని ముందే చేసి ఉంటే జీవీ రాజీనామా ఉండదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక టీడీపీ అధిష్టానం కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, వైసీపీ దారిలో నడుస్తుందని పలువురు తెలుగు తమ్ముళ్లు బాహాటంగానే విమర్శిస్తున్నారుపార్టీ క్యాడర్ పట్టించుకోకనే వైసీపీకి 11 సీట్లు దక్కాయున్న విషయాన్ని జగన్ ఆలస్యంగా గుర్తించారని, అధికారంలో ఉన్న టీడీపీ మాత్రం నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని లేకుంటే పెను ప్రమాదమే పొంచి ఉందన్న టాక్ నడుస్తోంది. పాలన ఒక్కటే కాదు, పార్టీని కాపాడుకోవాలని టీడీపీ అధిష్టానానికి క్యాడర్ సూచిస్తోంది. జీవీ రాజీనామా పెద్ద మైనస్ గా పేర్కొంటున్న తెలుగు తమ్ముళ్లు, ఇప్పటికైనా అధిష్టానంపై సోషల్ మీడియా వేదికగా ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. మరి క్యాడర్ ను నచ్చజెప్పుకొనే ప్రయత్నాలు టీడీపీ అధిష్టానం చేస్తుందా? లేక సైలెంట్ గా జరిగే పరిణామాలను చూస్తూ ఉంటుందా అన్నది మున్ముందు తెలియాల్సి ఉంది.

# భారీ డిమాండ్లతో భార్యా బాధితుల సంఘం

**15 ఏళ్ల కిందట పురుడు**

విజయవాడ, ఫిబ్రవరి 26, సమాజంలో ఇటీవల భార్యాబాధితుల సమస్యలపై చర్చ జరుగుతోంది. భార్యలకు ఏ సమస్యల వచ్చినా.. వారి తరపున నిలబడేందుకు మహిళా సంఘాలు ఉన్నాయి. భర్తలకు వచ్చిన సమస్యలను తీర్చేందుకు ఏ సంఘం ముందుకు రాదు. ఈ నేపథ్యంలోనే భార్యాబాధితుల సంఘం ఏర్పడింది.దేశంలోని మొదటి సారిగా భార్యాబాధితుల సంఘం 2010లో ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెంలో పురుడు పోసుకుంది. అనంతరం దేశవ్యాప్తంగా విస్తరించింది. తాడేపల్లిగూడెం, నందిగామ, హైదరాబాద్, ఖమ్మంలో బలమైన కమిటీలతో కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 2010లో 35 మందితో భార్యా బాధితుల సంఘం ఏర్పడింది. ఈ సంఘంలో ప్రస్తుతం సుమారు 10 వేల మంది వరకు సభ్యులు ఉన్నారు. 25 మంది క్రియాశీలకంగా కోర్ కమిటీగా ఏర్పడి సంఘం తరపున న్యాయం కోసం గళం విప్పుతున్నారు. అమెరికా , మలేషియా, దుబాయ్‌ల నుంచి కూడా భార్యా బాధితులు ఫోన్‌లో సంప్రదిస్తున్నారని.. జాతీయ అధ్యక్షుడు జి.బాలాజీ రెడ్డి తెలిపారు. భార్యా బాధితుల రక్షణ కోసం చట్టాలు రావాల్సిందేనని అంటున్నారు. గౌరవం కోల్పోతున్నామని, మనశ్శాంతి ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందరో బలవన్మరణాలకు పాల్పడుతున్నారని, తప్పు లేకుండా పరిహారాలు కోరవద్దని అన్నారు. తమ ఆస్తులకు తమను దూరం చేస్తున్నారని, భార్యలతో ఇబ్బంది పడే భర్తల తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.13 డిమాండ్లు..1. భార్యలు ఎన్ని రకాల కేసులు పెడితే అన్ని రకాల కేసులకు.. భర్తలు, భర్తల కుటుంబాలందరికీ కూడా కౌన్సెలింగ్‌లు ఇచ్చి సరైన న్యాయం జరిగేలా చూడాలి.2.భార్యలు ఎన్ని రకాల కేసులు పెడితే అన్ని రకాల కేసులకు హాజరుకావాలి. అలా రెండుసార్లు హాజరుకాని పక్షంలో ఆ కేసులను పూర్తిగా రద్దు చేయాలి.3.498 (ఏ) గృహ హింస కేసు పెట్టిన ఏడాది తరువాత కేసు తేలినా, తేలకపోయినా కోర్టు విడాకులు మాంజూరు చేసి.. రెండో వివాహానికి అనుమతి ఇవ్వాలి.4.498 (ఏ) గృహ హింస తప్పుడు కేసు అని తేలితే.. భార్య, భార్య తల్లిదండ్రులకు మూడేళ్ల జైలు శిక్ష, భర్తలకు నష్టపరిహారం, పరువు మర్యాదలు ఇప్పించాలి.5.ఎంసీ, డీవీసీ (డొమెస్టిక్ వైలెన్స్)లను చట్టం నుంచి పూర్తిగా రద్దు చేసి.. పెండింగ్‌లో ఉన్న కేసులను రద్దు చేయాలి. జైలు శిక్షలు అనుభవిస్తున్న వారిని వెంటనే విడుదల చేయాలి. 6. పూర్వం ఈ కేసుల వల్ల నష్టపోయిన వారికి భార్యలతో ఆ నష్టపరిహారాన్ని ఇప్పించాలి. ఏడాది పాటు భార్యలకు, భార్యల తల్లిదండ్రులకు జైలు శిక్ష విధించాలి.7. గృహ హింస కేసు పెట్టిన తరువాత.. భార్యా భర్తలిద్దరి శాంపిల్స్ డీఎన్ఏ టెస్ట్‌లకు పంపాలి.8. భార్యలు కేసులు పెట్టిన తరువాత ఒక వేళ పిల్లలు ఉంటే.. భార్యల వద్ద నాలుగు రోజులు, భర్తల వద్ద మూడు రోజులు ఉండేటట్లు అనుమతి ఇవ్వాలి.

# కుంకీ ఏనుగులు ఎప్పుడొస్తాయి...

తిరుపతి, ఫిబ్రవరి 26, ఏపీలో ఏనుగుల దాడుల్ని నివారించేందుకు కర్ణాటక నుంచి శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల్ని తెచ్చేందుకు ఆ రాష్ట్రంతో ఒప్పందం చేసుకుని ఐదు నెలలు దాటింది. గత ఏడాది ఆగస్టు 8న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా బెంగుళూరు వెళ్లి కుంకీ ఏనుగుల కోసం సీఎం సిద్ధరామయ్యను అభ్యర్థించారు.ఆ తర్వాత కర్ణాటక అటవీ శాఖతో గత ఏడాది సెప్టెంబర్ 27న కుంకీ ఏనుగుల కోసం విజయవాడలో ఒప్పందం చేసుకున్నారు. కర్ణాటకలో శిక్షణ పొందిన ఏనుగులతో ఏపీకి చెందిన అటవీ సిబ్బంది శిక్షణ కూడా ఇప్పిస్తున్నట్టు ప్రచారం జరిగింది. ఐదు నెలలు గడిచినా కుంకీ ఏనుగుల జాడ మాత్రం లేదు.కర్ణాటక నుంచి 8 కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ పంపేందుకు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య సెప్టెంబర్ 27న విజయవాడలో అవగాహన ఒప్పందం జరిగింది. దీంతో కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు వచ్చేస్తాయని అటవీ శాఖ చెప్పింది. దీంతో చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలతో పాటు ఉత్తరాంధ్రలతో తరచూ ఏనుగుల దాడులకు ముగింపు లభిస్తుందని భావించారు.కుంకీ ఏనుగుల కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా చొరవ తీసుకోవడంతో వీలైనంత త్వరగా ఏనుగులు ఏపీకీ వచ్చేస్తాయని భావించారు. అయితే అటవీ శాఖ నియమనిబంధనలు ఏనుగుల తరలింపుకు అడ్డంకిగా మారాయి. వన్య ప్రాణుల తరలింపు, వాటి సంరక్షణ విషయంలో ఉన్న నిబంధనలతో ఏపీకి కుంకీ ఏనుగుల తరలింపు ఆలస్యమైనట్టు తెలుస్తోందిఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, కడప జిల్లాలకు పొరుగు రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్నాయి. చిత్తూరు జిల్లాకు తమిళనాడు, కర్ణాటక అటవీ ప్రాంతాల నుంచి వచ్చే ఏనుగులు తరచూ దాడులు చేస్తున్నాయి. ఇటు ఉత్తరాంధ్రలో ఒడిశా అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఏనుగులు తరచూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి.అటవీ ప్రాంతాలకు దగ్గర్లో ఉన్న గ్రామాల్లోని పంట పొలాలు, ఊళ్లపై ఏనుగుల మందలు తరచుగా దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ప్రాణ నష్టం జరుగుతోంది. గ్రామస్తులు కొన్ని సార్లు ఏనుగులు అదలించి, శబ్దాలు చేసి తరిమి కొడుతున్నా తరచూ గాయపడటమో, ప్రాణ నష్టమో తప్పడం లేదు.ఏనుగులు గుంపు, గుంపులుగా దాడులు చేస్తే భారీ నష్టం వాటిల్లుతోంది. ఏనుగులు మందలుగా పంటల్ని సర్వనాశనం చేస్తున్నాయి. కనిపించిన మనుషుల్ని తొక్కి చంపేస్తున్నాయి. ఏపీలోని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల్లో ఈ పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తూ ఉన్నాయి.సాధారణంగా వీటిని ఎదుర్కోవడం, వాటిని అడవుల్లోకి తిప్పి పంపడం కష్టం. అదే శిక్షణ పొంన కుంకీలతో వాటిని కట్టడి చేయడం సులువుగా ఉంటుంది. వాటిలో సుశిక్షుతులైన మావటీలు జనావాసాల్లోకి వచ్చిన ఏనుగుల్ని వెనక్కి తరుముతారు.అడవుల్లో ఒంటరిగా తిరిగి మగ ఏనుగుల్ని బంధించి కుంకీ ఏనుగులుగా లొంగదీసుకుంటారు. ఏనుగుల మందల్ని అడవుల్లోకి తరమడంలో ఇవి సమర్థంగా వ్యవహరిస్తాయి. ఒక్కోసారి వాటితో తలపడతాయి. బలంగా, వయసులో ఉన్న ఏనుగుల్ని పోరాటాల కోసం తయారు చేస్తారు.ఆంధ్రప్రదేశ్‌లో శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల కొరత ఉంది. ప్రస్తుతం ఏపీలో జయంత్, వినాయక్ అనే రెండు కుంకీలు ఉన్నాయి. అయితే అవి వయసు పైబడ్డాయి. చిత్తూరు జిల్లా కౌండిన్య అడవుల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ననియాల సంరక్షణ కేంద్రంలో ఈ రెండు ఉన్నాయి. ప్రస్తుతం ఎక్కడకు పడితే అక్కడకు తరలించేందుకు అనువుగా లేవు.తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ ఏనుగులు దాడి జరిగినా వీటినే తీసుకు వెళ్లేవారు. వృద్ధాప్యంలో ఉన్న ఏనుగులతో మందలపై యుద్ధాలకు వెళ్లడం సాధ్యం కాకపోవడంతో కర్ణాటకతో ఒప్పందం చేసుకున్నారు.కర్ణాటకతో చేసుకున్న ఒప్పందం మేరకు ఏపీకి 8 కుంకీ ఏనుగులు రావాల్సి ఉంది. అయితే సాంకేతిక కారణాలతో వీటి రాక ఆలస్యమైనట్టు అటవీ శాఖ చెబుతోంది. ప్రస్తుతం కర్ణాటక అటవీ శాఖ మంత్రి వద్ద కుంకీల బదలాయింపు ఫైల్ పెండింగ్‌లో ఉంది. అక్కడ నుంచి కర్ణాటక సీఎం అమోదం లభించాల్సి ఉంటుంది. తొలి విడతలో మార్చిలోగా నాలుగు కుంకీ ఏనుగులు ఏపీకి వస్తాయని చెబుతున్నారు.మరోవైపు కర్ణాటక నుంచి వచ్చే ఏనుగుల కోసం మావటిలకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. కొత్త ఏనుగులను అదుపులో ఉంచేందుకు మావటిలను సిద్ధం చేస్తున్నారు. కుంకీల అవసరం, వాటి దాడుల నేపథ్యంలో ఏపీలోనే శాశ్వతంగా కుంకీల తయారీ చేపట్టాలని డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా అటవీ శాఖ సన్నద్ధం అవుతోంది.

# మూడు, రెండు పద్ధతిలో ఎమ్మెల్సీ సీట్లు

కడప, ఫిబ్రవరి 26, ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో అప్పుడే సందడి మొదలైంది. ఎమ్మెల్సీ సీటు కోసం ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కేవలం ఐదు సీట్లు కావడంతో కూటమి పార్టీల మధ్య బలమైన పోటీ నెలకొంది. ఇందులో జనసేనకు ఒకటి ఖాయమైంది. కాకపోతే బీజేపీ కూడా మాకు ఇవ్వాలని పట్టుబడినట్టు వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే టీడీపీకి కేవలం మూడు మాత్రమే మిగలనున్నాయి.ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 3న ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఎమ్మెల్యే కోటాలో జరుగుతుండడంతో అవన్నీ ఏకగ్రీవంగా ఎన్నిక జరగనుంది. ముఖ్యంగా కూటమి పార్టీల నుంచి అభ్యర్థులంతా ఎన్నిక కానున్నారు. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు కూటమి నేతల మధ్య పోటీ నెలకొంది.పదవీకాలం ముగిసిన వారిలో జంగా కృష్ణమూర్తి , దువ్వారపు రామారావు, యనమల, అశోక్‌బాబు, తిరుమలనాయుడులకు మార్చి 29న ముగియనుంది. ఇందులో జంగా కృష్ణమూర్తి మినహా అంతా టీడీపీకి చెందినవారు. ఎన్నికలకు ముందు జంగా కృష్ణమూర్తి టీడీపీలో చేరారు. ఎమ్మెల్సీ స్థానాలకు టీడీపీ, జనసేన, బీజేపీ నుంచి బలమైన పోటీ ఉంది.జనసేన నుంచి నాగబాబు సీటు ఖాయం. ఆ తర్వాత ఆయన్ని కేబినెట్‌లోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇదివరకే చెప్పారు. ఇకపోతే బీజేపీ వంతైంది. మిత్ర ధర్మ ప్రకారం ఒక సీటు కేటాయిస్తారని ఆ పార్టీ నేతలు అంచనాలు పెట్టుకున్నారు. ఒక్కసీటు కోసం గోదావరి జిల్లాల నుంచి సోము వీర్రాజు, ఉత్తరాంధ్ర నుంచి మాధవ్, రాయలసీమ నుంచి ఒకరు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. ఆ సీటును బీజేపీకి కేటాయిస్తే టీడీపీకి నాలుగు ఎమ్మెల్సీ సీట్లు దక్కే అవకాశముంది.ఇక టీడీపీ విషయానికి వద్దాం. ఒకవేళ బీజేపీకి గనుక ఒక్కసీటు కేటాయిస్తే టీడీపీకి మూడు మాత్రమే మిగలనున్నాయి. పిఠాపురం నుంచి వర్మ, బెడవాడ నుంచి వంగవీటి రాధ, దేవినేని ఉమామహేశ్వరరావు రేసులో ఉన్నారు. బీసీ కోటాలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, మైనారిటీ కోటాలో విశాఖకు చెందిన ఎండీ నజీర్ పోటీపడుతున్నారు.వసంత కృష్ణ ప్రసాద్ కోసం మైలవరం సీటును దేవినేని త్యాగం చేశారు. దీంతో ఆయనకు సీటు ఇస్తారన్నది కొందరు నేతల మాట. ఇక వంగవీటి రాధ ఎప్పటినుంచో పార్టీలో కొనసాగుతున్నారు. ఈసారి రేసులో ఆయన ఉన్నట్లు బలంగా సంకేతాలు వస్తున్నాయి. గతంలో చాలా సార్లు ఎమ్మెల్సీ రేసులో ఆయన పేరు వినిపించింది.దీనికితోడు పదవీకాలం ముగియనున్న నేతల్లో జంగా కృష్ణమూర్తి , దువ్వారపు రామారావు, యనమల సైతం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎలా ముందుకు వెళ్లాలని అనేదానిపై కొందరు నేతలతో అధినేత మంతనాలు జరిపినట్టు సమాచారం. వీరిలో కొందరికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చి పార్టీకి నమ్మినబంటుగా ఉన్నవారికి ఎమ్మెల్సీ సీట్లు ఇస్తారని అంటున్నారు. ఏదిఏమైనా బడ్జెట్ సమావేశాలు పూర్తి అయ్యేసరికి సీట్లపై ఓ కొలిక్కి రావచ్చని అంటున్నారు.

# తునిలో వైసీపీకి దెబ్బ

కాకినాడ, ఫిబ్రవరి 26, తుని మున్సిపల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక విషయంలో టీడీపీ, వైసీపీ మధ్య రాజుకున్న ఆధిపత్య పోరులో క్రమక్రమంగా వైసీపీ పట్టు తప్పుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా వైసీపీకి చెందిన అయిదుగురు కౌన్సిలర్లు రాజీనామా చేయడంతో వైసీపీ బలం 12 మందికి పడిపోగా టీడీపీ 16 మందితో చైర్మన్‌గిరి దక్కించుకోవడానికి సిద్ధ పడుతోంది. దీంతో ముందస్తుగానే తుని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి రాజీనామా చేశారు. మున్సిపాలిటీలో తమకు 18 మంది బలం ఉందని వైసీపీ చెబుతూ రాగా అప్పటికి 15మంది మాత్రమే హాజరు అవుతుండగా అందులో ముగ్గురు మున్సిపల్ సమావేశానికి గైర్హాజరు అయ్యారు. మరో ముగ్గురు టీడీపీ క్యాంప్‌లో చేరారు. దీంతో వైసీపీ బలం 12కు పడిపోయింది. అయితే తన పదవికి రాజీనామా చేసిన చైర్‌పర్సన్ సుధారాణి తాను సాధారణ కౌన్సిలర్‌గానే కొనసాగుతానని వెల్లడిరచినట్లు తెలుస్తోంది. తుని మున్సిపల్‌లో 30 మంది కౌన్సిలర్లుకు ప్రస్తుతం 28 మంది వరకు కౌన్సిలర్లు ఉండగా వీరిలో 18 మంది వైసీపీ కౌన్సిలర్లు ఉండగా మిగిలిన 10 మంది టీడీపీ కౌన్సిలర్లు.. ఇదిలా ఉంటే మున్సిపల్ వైస్ ఛైర్మన్ పదవికోసం టీడీపీ, వైసీపీ పోటీ పడుతున్నాయి. దీంతో ఇటీవల పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. ఇప్పటికే మూడు సార్లు వాయిదా పడిన తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ నాలుగోసారికూడా మళ్లీ వాయిదాపడింది. దీని వెనుక మాజీ మంత్రి దాడిశెట్టి రాజానే కారణమని కూటమి నేతలు విమర్శిస్తున్నారు. పది మంది వరకు వైసీపీ కౌన్సిలర్లు వైసీపీను వీడి టీడీపీలో చేరారు. వీరిని మాజీ మంత్రి యనమల రామృకృష్ణుడు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఒక్కొక్కరూ పార్టీని వీడిపోవడంపై రాజీనామా చేయాలని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా కౌన్సిలర్లుపై ఒత్తిడి తెచ్చారని, అయితే తాము రాజీనామా చేయమని తేల్చిచెప్పి టీడీపీలో చేరినట్లు వారు చెబుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద తుని పురపాలక సంఘం టీడీపీ ఖాతాలో ఖరారు

# పాలల్లో ఇవి నానబెట్టి తీసుకుంటే ఊహించని శక్తి.. అసలు సంగతి తెలిస్తే!



ఖర్జూరాలను పాలల్లో నానబెట్టి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ఖర్జూరాలు , పాలు రెండూ పోషకాలతో నిండిన ఆహారాలు, వీటిని కలిపి తీసుకోవడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుంది. ఈ కలయిక శరీరానికి శక్తినివ్వడమే కాకుండా అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. శక్తిని పెంచుతుంది: ఖర్జూరాలు , పాలు రెండూ శక్తిని పెంచే ఆహారాలు. ఖర్జూరాలలో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తిని అందిస్తాయి, అయితే పాలలో ఉండే ప్రోటీన్ , ఇతర పోషకాలు శక్తి స్థాయిలను ఎక్కువసేపు నిలబెట్టడానికి సహాయపడతాయి. ఉదయం ఖర్జూరాలను పాలలో నానబెట్టి తినడం వల్ల రోజంతా శక్తివంతంగా ఉండవచ్చు. పాలలో లాక్టోజ్ ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఖర్జూరాలలో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది మరియు ప్రేగు కదలికలను మెరుగుపరుస్తుంది. ఎముకలను బలోపేతం చేస్తుంది: పాలు కాల్షియం , విటమిన్ డి కి గొప్ప మూలం, ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఖర్జూరాలలో పొటాషియం , మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా ఉన్నాయి, ఇవి ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడతాయి. ఈ రెండింటి కలయిక ఎముకలను బలంగా , ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. బరువు పెరగడానికి సహాయపడుతుంది: ఖర్జూరాలు మరియు పాలు రెండూ కేలరీలు మరియు పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు. బరువు పెరగాలనుకునే వారికి లేదా తక్కువ బరువు ఉన్నవారికి ఈ కలయిక చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగడానికి ఖర్జూరాలను పాలలో నానబెట్టి తినడం నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది: పాలలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది, ఇది నిద్రను ప్రోత్సహించే హార్మోన్ అయిన మెలటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఖర్జూరాలలో మెగ్నీషియం ఉంటుంది, ఇది కండరాలను సడలించడానికి, నిద్రను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. రాత్రి పడుకునే ముందు ఖర్జూరాలను పాలలో నానబెట్టి తినడం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరచవచ్చు. చర్మం , జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్లు ఉన్నాయి, ఇవి చర్మ కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి , చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. పాలలోని విటమిన్లు , ప్రోటీన్లు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి ,జుట్టును బలంగా ఉంచుతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ఖర్జూరాలు , పాలు రెండూ రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలను కలిగి ఉంటాయి. ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు , విటమిన్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. పాలలో విటమిన్ డి , ఇతర పోషకాలు కూడా రోగనిరోధక శక్తిని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఎలా తీసుకోవాలి: గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాలు ఖర్జూరాలు, పాలలో పుష్కలంగా ఉంటాయి. పాలిచ్చే తల్లులకు ఇది శక్తిని అందిస్తుంది . వీటిని ప్రతి రోజూ తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. 2-3 ఖర్జూరాలను రాత్రిపూట ఒక గ్లాసు పాలలో నానబెట్టండి. మీరు కావాలనుకుంటే, ఖర్జూరాలను మెత్తగా చేసి పాలలో కలిపి కూడా తీసుకోవచ్చు. రుచి కోసం కొంచెం తేనె లేదా యాలకుల పొడిని కూడా కలపవచ్చు. ప్రతి రోజూ ఉదయం లేదా సాయంత్రం దీనిని తీసుకోవచ్చు. అయితే డయాబెటిస్ ఉన్నవారు లేదా రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు ఖర్జూరాలను మితంగా తీసుకోవాలి, ఎందుకంటే వాటిలో చక్కెరలు ఎక్కువగా ఉంటాయి. పాలు పడని వారు లేదా లాక్టోస్ అసహనం ఉన్నవారు పాల బదులు బాదం పాలు లేదా సోయా పాలు వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించవచ్చు. ఏదైనా ఆహారాన్ని అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. పాలల్లో నానబెట్టిన ఖర్జూ రాల ను కూడా తీసుకోవడం ఉత్తమం.

# ఈ సాధారణ అలవాట్లతో ఆరోగ్యానికి డేంజర్... మార్చుకోకుంటే అంతే సంగతి!



చాలామంది ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు. అయితే ఆరోగ్యంగా ఉండాలి అనుకునేవారు ఆరోగ్యకరమైన అలవాట్లను కూడా చేసుకోవాలి. కానీ మనకు తెలియకుండానే మనం అనేక అనారోగ్యకరమైన అలవాట్లను చేసుకుంటున్నాం. ఇవి మన ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. సైలెంట్ కిల్లర్ లాగా మన ఆరోగ్యం మీద ప్రభావాన్ని చూపిస్తాయి. మరి అటువంటి అనారోగ్యకరమైన అలవాట్లను గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాంసాధారణంగా మన ఈ అలవాటుతో డేంజర్ మనలో చాలామంది రోజు కొన్ని పనులకు అలవాటు పడిపోయి ఉంటారు. అవి కాలక్రమేణా మనకు తెలియకుండానే మన ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నాయి. మన ఆరోగ్యాన్ని రహస్యంగా దెబ్బతీసే సాధారణమైన చెడు అలవాట్లను గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది ఎక్కువసేపు కూర్చుంటూ ఉంటారు. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల గుండెజబ్బులు, డయాబెటిస్, కొన్ని రకాల క్యాన్సర్లు దీర్ఘకాలికవ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు ఎక్కువ సేపు కూర్చోవడం మంచిది కాదు. ఈ వినియోగం తగ్గించండి చాలామంది ఆహారంలో అధికంగా చక్కెరను వినియోగిస్తూ ఉంటారు. దీనివల్ల ఊబకాయ బాధితులుగా మారుతారు. ఇన్సులిన్ నిరోధకత పెరగడంతో పాటు దంత క్షయం వంటి అనేక అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి. కనుక అధిక చక్కెర వినియోగం కూడా మన ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. నిద్రలేమి సమస్యతో ఆరోగ్యానికి చేటు చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడతారు. దీర్ఘకాలిక నిద్రలేమి వలన అనేక దీర్ఘకాలికమైన వ్యాధులు వస్తాయని చెబుతున్నారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు ఏడు నుండి ఎనిమిది గంటలు నిద్రపోవాలని చెబుతున్నారు. ఇక చాలామంది పడుకునే ముందు స్మార్ట్ ఫోన్లు, టాబ్లెట్లు, కంప్యూటర్లు వంటి వాటిని వినియోగిస్తారు అయితే దీనివల్ల నిద్రలేమి సమస్య వస్తుంది. ఫలితంగా ఆరోగ్యం పాడవుతుంది. తక్కువ నీళ్ళు తాగటం కూడా ప్రమాదమే ఇంకా కొంతమంది చాలా తక్కువగా నీటిని తాగుతూ ఉంటారు. మీరు తక్కువగా తాగడం కూడా మన శరీరానికి హాని చేస్తుంది. మూత్ర సంబంధిత వ్యాధుల సంక్రమణ పెరుగుతుంది. ఇక సాధారణంగా పొరపాటుగా మనం పాటించే ఈ అలవాట్లు మానుకుంటే మంచిది. లేదంటే తీవ్ర ఇబ్బందిని ఎదుర్కోవాల్సి వస్తుంది.

# పరగడుపున ఈ నీళ్లను తాగితే... షుగర్ తో పాటు వంద రోగాలకు స్వస్తి!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలి అనుకునేవారు ప్రతిరోజు మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే దినుసులను గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించాలి. అలా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో మెంతులు ఒకటి. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున తాగితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. మెంతులు మీ డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. బరువు పెరగకుండా నిరోధిస్తుంది. మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది.మెంతి గింజల నీటితో ఆరోగ్యంప్రతిరోజు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మెంతి గింజలను రాత్రిపూట నానబెట్టి పరగడుపున తాగితే మీ జీవక్రియ వేగవంతం కావడమే కాకుండా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం పరగడుపున మెంతి గింజల నీళ్లను తాగితే జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థలోని ఆహార కదలికలను ప్రోత్సహించడంతోపాటు మలబద్ధకాన్ని నివారిస్తాయి.చిరంజీవి ఎవరో నాకు తెలియదు..!బరువును తగ్గించే మెంతి గింజల నీళ్ళురక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా డయాబెటిస్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. మెంతి గింజల నీరు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది .మెంతి గింజలలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి, గుండె జబ్బులను నివారించడానికి ఉపయోగపడుతుంది. మెంతి గింజల నీళ్లు మన బరువును తగ్గించడానికి ఎంతగానో



దోహదం చేస్తుంది. ఇది మనకు కడుపు నిండిన భావనను కలిగించి అధిక ఆహారం తీసుకోకుండా చేస్తుంది.మెంతి గింజల నీళ్లతో రోగ నిరోధక శక్తి మెంతి గింజల నీళ్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మెంతి గింజలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మొటిమలు లేదా మచ్చలను తగ్గించడంలో సహాయ పడతాయి. మెంతి గింజల నీళ్లు రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు, శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది నొప్పులను, వాపులను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ వంటి లక్షణాలను తగ్గించడానికి కూడా మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి.మెంతి గింజల నీళ్ళతో జుట్టుకు ఆరోగ్యం మెంతి గింజలు నీళు గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. మహిళలలో రుతు సమస్యలను తగ్గిస్తాయి. జుట్టు పెరుగుదలకు మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజలు ప్రోటీన్, నికోటినిక్ ఆమ్లానికి మంచి మూలం. ఇవి జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెంతి గింజల నీళ్లు తాగడం వల్ల ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.


# జామపండుతో ఆరోగ్య అద్భుతాలు అన్నీ ఇన్నీ కావు!



మన ఆరోగ్యాన్ని కాపాడడానికి పండ్లు ఎంతో ఉపయోగపడతాయి. అటువంటి పండ్లలో జామపండు ఒకటి. జామ పండులో ఆరోగ్యానికి దోహదం చేసే పోషకాలు చాలానే ఉన్నాయి . జామ పండులో ఉండే పోషకాలు మనలను అనేకరకాల జబ్బుల నుండి కాపాడతాయి. జామపండు మనకు ఇచ్చే ఆరోగ్య రహస్యాలు తెలిస్తే తినకుండా కచ్చితంగా ఉండరు. జామ పండులో ఫుల్ పోషకాలు జామ పండులో విటమిన్ సి, విటమిన్ ఏ, విటమిన్ కే, కేలరీలు, పొటాషియం, కార్బోహైడ్రేడ్లు, డైటరీ ఫైబర్, వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో తక్కువ క్యాలరీలు, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ కారణంగా వీటిని ప్రతి రోజు తింటే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జామ పండు తినడం వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. జామపండుతో ఆరోగ్య ప్రయోజనాలు జామపండు తినటం కారణంగా శరీరంలో రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది. ఇక మధుమేహ వ్యాధిగ్రస్తులకు జామపండు ఒక అద్భుత ఫలమని చెప్పాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు జామ పండ్లను ప్రతిరోజు తినొచ్చు. దీనిలో అధికంగా ఉండే ఫైబర్ కంటెంట్, అలాగే తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ కారణంగా ఇది డయాబెటిస్ బాధితులకు ఒక మంచి పండుగా చెప్పొచ్చు.జామపండు మనలను అంటువ్యాధుల బారినుండి కాపాడుతుంది. జామపండుతో రక్తపోటుకు చెక్ జామపండులో ఉండే పొటాషియం, సోడియం కారణంగా ఇది అధిక రక్తపోటును తగ్గించడానికి ఉపయోగపడుతుంది. జామ పండు గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జామపండు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచేందుకు సహాయపడుతుంది. జామ పండులో తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల ఇది బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడే జామపండు జామ పండులో ఉండే ఫోలేట్ మన పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పీరియడ్స్ సమయంలో మహిళలకు వచ్చే నొప్పిని తగ్గిస్తుంది. జామపండు దృష్టిని మెరుగుపరుస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న జామపండును రోజుకు ఒకటి తింటే ఎంతో మంచిది. దీనివల్ల మనకు ప్రయోజనమే కానీ నష్టం లేదు. మెదడు పనితీరుకు, చర్మ ఆరోగ్యానికి జామపండు జామపండు నరాలకు పట్టుత్వాన్ని ఇస్తుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది. జామపండులో విటమిన్ కే, విటమిన్ బి త్రీ పుష్కలంగా ఉండడం వల్ల ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. జామ పండులో లైకోపీన్, కెరోటిన్, విటమిన్ ఏ, విటమిన్ సి పుష్కలంగా ఉండడం వల్ల ఇది మన చర్మ సంరక్షణకు ఎంతగానో దోహదం చేస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి ముడతలు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

# రాత్రి భోజనం తర్వాత ఇది ఒక్కటి తినండి.. మీ శక్తికి తిరుగుండదు!

భారతీయ గృహాలలో యాలకులు ఒక సాధారణ సుగంధ ద్రవ్యం. ఇది కేవలం ఆహారానికి రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా రాత్రి భోజనం తర్వాత ఒక యాలకులు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం నుండి నోటి దుర్వాసనను తగ్గించడం వరకు అనేక విధాలుగా సహాయపడుతుంది. ఈ అలవాటు మీ ఆరోగ్యానికి ఎలా మేలు చేస్తుంది. 1. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. భోజనం తర్వాత అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. యాలకులలో ఉండే గుణాలు జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఈ ఎంజైమ్‌లు ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడతాయి. అంతేకాకుండా, యాలకులు కడుపులో గ్యాస్ ఉత్పత్తిని తగ్గించి, కడుపు ఉబ్బరాన్ని నివారిస్తాయి. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల మరుసటి రోజు ఉదయం మీరు తేలికగా, హాయిగా ఉంటారు. నోటి దుర్వాసన అనేది చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల నోటి దుర్వాసనను తగ్గించవచ్చు. యాలకులలో ఉండే సుగంధ తైలాలు నోటిలోని బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడతాయి. యాలకులు లాలాజలాన్ని ఉత్పత్తి చేయడంలో సహాయపడతాయి. ఇది నోటిని శుభ్రంగా ఉంచడానికి తోడ్పడుతుంది. సహజమైన మౌత్ ఫ్రెషనర్‌గా యాలకులు పనిచేస్తాయి. రసాయనాలు కలిగిన మౌత్ వాష్‌లకు బదులుగా, యాలకులు ఒక సహజమైన, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం.' 3. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: యాలకులలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ శరీరంలో అనేక వ్యాధులకు కారణమవుతాయి. యాలకులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్, గుండె జబ్బులు , ఇతర దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల శరీరం రాత్రంతా యాంటీఆక్సిడెంట్లను గ్రహిస్తుంది, ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. 4. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు: యాలకులలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి. శరీరంలో మంట అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. యాలకులు శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది కీళ్ల నొప్పులు, వాపులు , ఇతర ఇన్ఫ్లమేటరీ పరిస్థితులను తగ్గించడానికి సహాయపడుతుంది. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల శరీరం రాత్రంతా మంటను తగ్గించుకోవడానికి సహాయపడుతుంది, ఇది మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. 5. రక్తపోటును నియంత్రిస్తుంది: యాలకులు రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. అధిక రక్తపోటు గుండె జబ్బులు , స్ట్రోక్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. యాలకులలో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే, యాలకులు రక్త నాళాలను విశ్రాంతింపజేస్తాయి, ఇది రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది రక్తపోటును తగ్గిస్తుంది. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది, ముఖ్యంగా అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.




# సరే.. ధనుష్‌లా ఉంటే తప్పేంటీ?



: సినిమా ఇండస్ట్రీలో ప్రతి హీరోకి తనకంటూ ఓ ప్రత్యేకమైన స్టైల్ ఉంటుంది. కానీ కొన్ని సందర్భాల్లో ఒక స్టైల్ అనేది ఎక్కడో ఒకరిని అనుసరించినదే అయ్యి ఉండవచ్చు. ఇప్పుడు తమిళ నటుడు ప్రదీప్ రంగనాథన్ గురించి కూడా అదే చర్చ నడుస్తోంది. ఆయన నటనలో ధనుష్ స్టైల్ కనిపిస్తోందని కొందరు విమర్శలు చేస్తున్నారు. కానీ, ధనుష్‌ను ఫాలో అవుతూ సక్సెస్ పొందడాన్ని తప్పుగా చూడాల్సిన అవసరముందా? అని మరికొందరి వాదన. ప్రదీప్ రంగనాథన్ 'లవ్ టుడే' సినిమాతో దర్శకుడిగా, హీరోగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆ సినిమా సక్సెస్ తర్వాత వచ్చిన 'డ్రాగన్' కూడా మంచి హిట్‌గా నిలిచింది. ఈ రెండు సినిమాలు యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్స్ కావడంతో, ఆయన నటనలో ధనుష్ శైలిని పోలుస్తూ కామెంట్లు వస్తున్నాయి. నిజానికి, ప్రదీప్ కావాలని ధనుష్ లా నటించాలనుకుంటున్నాడా? అనేది పెద్ద ప్రశ్న. ఎందుకంటే, కథలోని సన్నివేశాలు, ఎమోషన్స్ ఆయన నుంచి ఆ పర్ఫార్మెన్స్‌ను తీయిస్తున్నాయేమో. ఇలాంటి పోలికలు సినీ పరిశ్రమలో కొత్త కాదు. పూర్వం ప్రముఖ స్టార్స్ నటనలో ఎంజీఆర్, ఎన్టీఆర్‌ల శైలి కనిపిస్తుందని అనేవారు. తర్వాత విజయ్ నటనలో మరో స్టార్ హీరో ఫ్లో కనిపిస్తోందని చర్చ జరిగింది. అలాగే ధనుష్‌ను కూడా మొదట రజినీకాంత్ శైలిలో నటిస్తున్నాడని విమర్శలు వచ్చాయి. కానీ, కాలక్రమంలో వీళ్లంతా తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు. అదే ఇప్పుడు ప్రదీప్ విషయంలో కూడా జరుగుతోంది. ప్రదీప్ రంగనాథన్ యాక్టింగ్ గురించి విమర్శలు చేసే ముందు, ఆయన చూపిస్తున్న కష్టాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. 'లవ్ టుడే' సినిమా సమయంలో ప్రదీప్ తన పాత్ర కోసం ఎంతగా కష్టపడ్డాడో ఆయన ఇంటర్వ్యూలలోనే చెప్పాడు. ఇక 'డ్రాగన్' కోసం కూడా ఎంతో సమయం పెట్టి, పాత్రలో ఒదిగిపోయాడు. ప్రేక్షకులు సంతృప్తి చెందాలనే ఉద్దేశంతో పని చేసే వ్యక్తి, కొంతమంది విమర్శలతో వెనక్కి తగ్గాల్సిన అవసరం లేదు. తుది ఫలితంగా ప్రేక్షకులకు సినిమా నచ్చితే చాలు. ఎవరి స్టైల్ అనుసరించినా, కథ బాగుంటే, నటన ఆకట్టుకుంటే ఆ సినిమా విజయం సాధిస్తుందన్నది సత్యం. ధనుష్ స్టైల్ అని చెప్పినా, ఆ ఫార్మాట్‌లో ప్రదీప్ హిట్ కొడితే అది ఆయన ప్రతిభను నిరూపించడమే. పరిశ్రమలో సక్సెస్ పొందాలంటే, ఒకరి నుంచి ఇన్‌స్పిరేషన్ తీసుకోవడం కూడా తప్పు కాదు. ప్రదీప్ రంగనాథన్ కేవలం ధనుష్ స్టైల్ మాత్రమే కాదు, తనకంటూ ఓ స్పెషల్ మార్క్ క్రియేట్ చేసుకుంటున్నాడు. ఇక యూత్ ఫుల్ సినిమాలు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో విభిన్నమైన జానర్లను ఎంచుకుంటే, తనదైన స్టైల్‌ను మరింత బలపరచడం ద్వారా ఈ విమర్శలకు చెక్ పెట్టే అవకాశం ఉంది. మొత్తం మీద, ధనుష్‌ను ఫాలో అవుతున్నాడన్న కోణంలో ప్రదీప్ ప్రతిభను కొట్టి పారేయడం అన్యాయం. ఎందుకంటే, ప్రతి స్టార్ ఎవరికో ఒకరికి ప్రేరణతోనే ఎదుగుతారు. ఇక యాదృచ్ఛికంగానో లేక కావాలనే ప్రదీప్ ఫాలో అయినా అదేమీ తప్పు కాదని అతని ఫాలోవర్స్ బల్లగుద్ది చెబుతున్నారు. ఇక ఫైనల్ గా కంటెంట్ తో మెప్పించడమే అసలైన నటుడి లక్షణం అంటున్నారు.

# నిహారిక, నిగమ్ పెర్ఫెక్ట్ కెమిస్ట్రీ..
# 'ఆహా' వీడియో చూశారా?



మెగా డాటర్ నిహారిక.. అటు నటిగా.. ఇటు నిర్మాతగా బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. భర్తతో విడాకులు తర్వాత కెరీర్ పై ఫోకస్ పెట్టిన ఆమె.. తన సొంత బ్యానర్ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పై వెబ్ సిరీసులు, సినిమాలు నిర్మిస్తోంది. వాట్ ఏ ఫిష్ (తెలుగు)లో నటిస్తున్న నిహారిక.. రీసెంట్ గా మద్రాస్కారణ్(తమిళ్)తో సందడి చేసింది. మాలీవుడ్ నటుడు షేన్ నిగమ్ హీరోగా యాక్షన్ కథాంశంతో వాలి మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. రివెంజ్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పొంగల్ కానుకగా జనవరి 10వ తేదీన థియేటర్లలో రిలీజ్ అవ్వగా.. ఫిబ్రవరి స్టార్టింగ్ లో ఓటీటీలోకి వచ్చింది. ఇప్పుడు తెలుగులో కూడా అందుబాటులోకి రానుంది. ఆహా ఓటీటీలో మద్రాస్కారణ్ మూవీ తెలుగు వెర్షన్ స్ట్రీమింగ్ అవ్వనుంది. ఇప్పటికే ఆ విషయాన్ని ఆహా సోషల్ మీడియాలో అనౌన్స్ చేసింది. కొత్త వ్యక్తుల మధ్య జరిగిన ఓ చిన్న వాగ్వాదం వాళ్ళ జీవితాలను మార్చే సంఘర్షణకు దారి తీసిందో చూడండంటూ ప్రకటించింది. కానీ ఆ సినిమాతో నిహారిక అనుకున్నంతగా హిట్ సాధించలేదు. ఇప్పుడు తెలుగులో ఎలాంటి రెస్పాన్స్ వస్తుందనేది చర్చనీయాంశంగా మారింది. అదే సమయంలో ఆహా రీసెంట్ గా స్పెషల్ వీడియో ట్వీట్ చేసింది. సినిమాలో ఓ లవ్ చెడుగుడు.. సాంగ్ కు సంబంధించిన వీడియో బిట్ ను షేర్ చేసింది. అందులో షేన్ నిగమ్, నిహారిక తమ కెమిస్ట్రీతో ఓ రేంజ్ లో ఆకట్టుకుంటున్నారనే చెప్పాలి. సాంగ్ కు తగ్గట్టు.. తమ ఎక్స్ప్రెషన్స్ అండ్ స్టెప్స్ తో అలరిస్తున్నారు. ఇప్పుడు ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. అదిరిపోయిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. నిహారిక వేరే లెవెల్ లో ఉందని చెబుతున్నారు. అయితే ఆ పాట.. పాతికేళ్ల క్రితం వచ్చిన సఖి సినిమాలోని లవ్ చెడుగుడు సాంగ్ కు రీమేక్. మద్రాస్కారణ్ స్టోరీ ఇలా.. సినిమాలో నిహారికకు హీరోతో పెళ్లి ఫిక్స్ అవుతుంది. ఆ తర్వాత పెళ్లి పనుల్లో ఉన్నప్పుడు హీరో ఓ యాక్సిడెంట్ చేయడం వల్ల కళ్యాణి గాయపడుతుంది. దీంతో హీరోపై దురైసింగం పగ పెంచుకుంటాడు. ఆ తర్వాత అతడి కుటుంబంపై దాడి చేస్తాడు. మరి చివరకు ఏమైంది? హీరో తన ఫ్యామిలీ అని ఎలా కాపాడాడు? పెళ్లి ఎప్పుడు జరిగింది? వంటి ప్రశ్నలకు సమాధానాలు మద్రాస్కారణ్ సినిమా.

# టాలీవుడ్ దూరమవుతున్న రష్మిక..?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న బాలీవుడ్ లో ఒక రేంజ్ లో దూసుకెళ్తుంది. అక్కడ అమ్మడు చేసిన ప్రతి సినిమా కూడా సూపర్ హిట్ అవ్వడంతో ఒక రేంజ్ లో ఫాం కొనసాగిస్తుంది. కన్నడలో కిరాక్ పార్టీ తో లైమ్ లైట్ లోకి వచ్చిన రష్మిక మందన్న ఛలో సినిమాతో తెలుగు ఎంట్రీ ఇచ్చి ఆ సినిమా హిట్ తో వరుస క్రేజీ ఛాన్స్ లు అందుకుంది. టాలీవుడ్ లో స్టార్ ఛాన్స్ లతో అదరగొడుతున్న రష్మికకు బాలీవుడ్ నుంచి పిలుపు వచ్చింది. అయినా కూడా తెలుగులో సినిమాలు చేస్తూ వచ్చిందిఐతే బీ టౌన్ లో అమ్మడు చేస్తున్న ప్రతి సినిమా సూపర్ హిట్ అవుతుండటంతో అమ్మడికి తిరుగు లేని క్రేజ్ ఏర్పడింది. రష్మిక సినిమాలో ఉంది అంటే సినిమా సూపర్ హిట్టే అనే క్రేజ్ అటు బాలీవుడ్ లో కూడా పాకింది. అందుకే ఆమెకు సినిమా వెంట సినిమా ఛాన్సులు ఇస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఎక్కడో టాలీవుడ్ కి రష్మిక దూరమవుతుంది అన్న టాక్ వినిపిస్తుంది. తనకు ఈ రేంజ్ పాపులారిటీకి



కారణమైన టాలీవుడ్ ని దూరం చేసుకునే ఆలోచనలో లేదు రష్మిక. ప్రస్తుతం తెలుగులో అమ్మడు గర్ల్ ఫ్రెండ్ సినిమా చేస్తుంది. మరోపక్క శేఖర్ కమ్ముల డైరెక్షన్ లో తెరకెక్కుతున్న కుబేర సినిమాలో కూడా నటిస్తుంది. ఈ రెండు సినిమాల తర్వాత తెలుగులో మరో సినిమా చేయాలని అనుకుంటున్నా కూడా డేట్స్ అడ్జెస్ట్ చేయలేకపోతుందని తెలుస్తుంది. రష్మిక పాపులారిటీని కనిపెట్టిన బాలీవుడ్ మేకర్స్ ఆమెను అక్కడే లాక్ చేస్తున్నారు. బాలీవుడ్ లో యానిమల్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న రష్మిక పుష్ప 2 తో మరో హిట్ అందుకోగా ఈమధ్యనే చావా సినిమాతో సూపర్ హిట్ మేనియా కొనసాగిస్తుంది. ఇక ప్రస్తుతం సల్మాన్ తో సికందర్ సినిమా చేస్తున్న అమ్మడు మరో రెండు క్రేజీ ఆఫర్లు అందుకున్నట్టు తెలుస్తుంది. ఆ సినిమాల వల్ల తెలుగు ఛాన్స్ లు వచ్చినా ఓకే చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని టాక్. అందం అభినయం రెండిటితో రష్మిక మందన్న అదరగొట్టేస్తుంది. సినిమాలో తనకు ఎలాంటి పాత్ర ఇచ్చినా సరే ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టేస్తుంది అమ్మడు. అందుకే రష్మిక తో సినిమా అంటే స్టార్స్ కూడా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. అంతేకాదు అమ్మడు పాన్ ఇండియా సినిమాలకు లక్కీ హీరోయిన్ కూడా అవ్వడంతో ఇక తిరుగు లేని క్రేజ్ సంపాదిస్తుంది రష్మిక.



# 1000 కోట్ల వసూళ్ల సినిమాకి సీక్వెల్ సిద్ధం!

షారుక్ ఖాన్ – సిద్దార్ధ్ ఆనంద్ –యశ్ రాజ్ ఫిలింస్ కాంబినేషన్ లో రిలీజ్ అయిన 'పఠాన్' ఎలాంటి విజయం సాధించిందో తోలిసిందే. 250 కోట్ల బడ్జెట్ లో నిర్మించిన చిత్రం 1000 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. యశ్ రాజ్ ఫిలింస్ లో గొప్ప యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ సినిమా విడుదలై రెండేళ్లు అవుతుంది. అయితే ఈసినిమాకి సీక్వెల్గా 'పఠాన్ 2' కూడా ఉంటుందని ప్రకటించారు. ఆ తర్వాత మళ్లీ ఎలాంటి అప్ డేట్ రాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా 'పఠాన్ 2' వార్తలు బయటకు వస్తున్నాయి. రెండేళ్ల క్రితమే 'పఠాన్ 2' స్క్రిప్ట్ పనులు మొదలయ్యాయి. స్క్రిప్ట్ వర్క్ దాదాపు పూర్తయింది. సీక్వెల్ కథని పూర్తిగా ఆదిత్య చోప్రా– శ్రీధర్ రాఘవన్, అబ్బాస్ టైరేవాలా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. 'పఠాన్' కు పునాది వేసింది సిద్ధార్ధ్ ఆనంద్. ఆయనే ఈ కథని రాసారు. స్క్రీన్ ప్లే శ్రీధర్ రాఘవన్ అందించారు. అయితే సీక్వెల్ మాత్రం సిద్దార్ద్ ఆనంద్ దర్శకుడు కాదని తొలి నుంచి వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో 'పఠాన్ 2' పనులన్నీ ఆదిత్య చూసుకున్నట్లు తెలుస్తోంది. 'పఠాన్' కంటే మరింత స్ట్రాంగ్ స్క్రిప్ట్ సిద్ధమైనట్లు సమాచారం. ఆదిత్య చోప్రా ఇటీవలే షారుక్ ఖాన్ కి స్క్రిప్ట్ కూడా నేరేట్ చేసినట్లు తెలిసింది. సీక్వెల్ కోసం తాను కూడా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నట్లు షారుక్ కూడా ఆశాభావం వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే ఈ సినిమాకి దర్శకుడు ఎవరు? అన్నది చూడాలి. ప్రస్తుతం ఆదిత్యా చోప్రా ఆ పనుల్లోనే బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది చివర్లో ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలవుతాయని సమాచారం. అటుపై 2026లో చిత్రాన్ని పట్టాలెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు.



## విజయవాడ ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ

విజయవాడ,ఫిబ్రవరి26: మహాశివరాత్రి సందర్భంగా పలు శైవక్షేత్రాలు శివ భక్తులతో పోటెత్తాయి. తెల్లవారుజాము నుంచే భక్తులతో శివాలయాలు కిటకిటలాడుతున్నాయి. ఇంద్రకీలాద్రిపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనకదుర్గమ్మవారి సమీపంలోని భవాని జల శివాలయంలో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే కృష్ణా నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. యనమలకుదురు శివాలయంలో తెల్లవారుజాము నుంచి గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. మహాశివరాత్రి సందర్భంగా యనమలకుదురు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. గ్రామంలోకి ద్విచక్ర వాహనాలు మినహా ఎటువంటి వాహనాలను పోలీసులు అనుమతించడం లేదు. ఇంద్రకీలాద్రిపై భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం, వన్ టౌన్ పాత శివాలయంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# శ్రీశైలంలో శివరాత్రి వేడుకుల్లో విషాదం

### నదీస్నానంలో ముగ్గురు గల్లంతు

నంద్యాల,ఫిబ్రవరి26: శ్రీశైలంలో తీవ్ర విషాదం నెలకొంది. దర్శనానికి వెళ్లిన ముగ్గురు భక్తులు ప్రమాదానికి గురయ్యారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వేకువజాము నుంచే భక్తులు పెద్దఎత్తున పోటెత్తుతున్నారు. పుణ్యస్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలోనే ముగ్గురు స్నేహితులు దర్శనానికి వెళ్లారు. అనంతరం లింగాలగట్టు వద్ద స్నానాలు చేసేందుకు నీటిలోకి దిగారు. అయితే స్నానం చేస్తూ కొంచెం లోపలికి వెళ్లడంతో ఈత రాక ఒకరు మునిగిపోయారు. స్నేహితుడిని కాపాడేందుకు వెళ్లిన మిగతా ఇద్దరూ గల్లంతయ్యారు. ప్రమాదాన్ని గమనించిన తోటి భక్తులు సమాచారాన్ని వెంటనే స్థానిక అధికారులు అందించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు భక్తులను కాపాడేందుకు చర్యలు చేపట్టారు. గజఈతగాళ్లు రంగంలోకి దింపారు. నది మొత్తం జల్లెడపడుతూ గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, పండగ వేళ భక్తులకు ప్రమాదం జరగడంతో శ్రీశైలం ఆలయ పరిసరాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్త జనం

### వేకువజాము నుంచే స్వామి దర్శనం

### వైవిధ్యమైన పూలతో మంటపాల అలంకరణ

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి26: దక్షిణ కైలాసంగా.. వాయులింగ క్షేత్రంగా పూజలు అందుకుంటున్న శ్రీకాళహస్తిలోని శ్రీజ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభంగా సాగాయి. తెల్లవారుజామున 2.30గంటల నుంచే భక్తులు కాళ హస్తీశ్వరుని దర్శనం కోసం బారులు తీరారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని స్వామి వారికి ఏకాదశ అభిషేకాలు నిర్వహించారు. అభిషేక ప్రియుడైన మహా దేవుణ్ని దర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ మండపాలను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఇందుకోసం ప్రత్యేకంగా పండ్లు..పూలను తీసుకొచ్చి అలంకరింపజేశారు. విద్యుద్దీప కాంతులతో ఆలయ పరిసరాలన్నీ మిరుమిట్లు గొల్పుతున్నాయి. శివరాత్రి పర్వదినాన స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ..రథోత్సవం, కళ్యాణోత్సవాల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు.

# నీటిలో మునిగి తండ్రి, కుమారుడి మృతి

శ్రీశైలం,ఫిబ్రవరి26: పాతాళగంగలో పుణ్యస్నానానికి దిగిన తండ్రి, కుమారుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోవడంతో మృతి చెందిన విషాదకర సంఘటన బుధవారం చోటుచేసుకుంది. శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివదీక్ష విరమణకు వచ్చిన ఓ కుటుంబం తెలంగాణ పరిధిలోని లింగాలగట్టు పాతాళగంగ వద్ద స్నానం చేయడానికి నదిలోకి వెళ్లారు. అయితే ప్రమాదవశాత్తు అందులో మునగడంతో తండ్రి, కుమారులు మరణించారు. దీంతో గమనించిన స్థానికులు మృతదేహాలను వెలికితీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# మహాశివరాత్రి రోజు విషాదం

### గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురుల గల్లంతు

కాకినాడ,ఫిబ్రవరి26 మహాశివరాత్రి రోజు తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడిలో విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతిచెందారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 11 మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో లోతుగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగిపోయారు. ఈ క్రమంలో ఒకరినొకరు రక్షించుకునే ప్రయత్నంలో ఆ ఐదుగురూ గల్లంతై ప్రాణాలు కోల్పోయారు.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతులు టి.పవన్ (17), పి. దుర్గాప్రసాద్ (19), పి.సాయి కృష్ణ (19), ఎ. పవన్ (19), జి.ఆకాశ్ (19)గా గుర్తించారు. వీరంతా కొవ్వూరు, తాళ్లపూడి, రాజమహేంద్రవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో విషాదఛాయలు అలముకున్నాయి. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

# ఎపిలో శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

అమరావతి,ఫిబ్రవరి26: శివరాత్రిని పురస్కరించుకుని ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పంచాయారమ క్షేత్రాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నదీస్నానాలు, సముద్ర స్నానాలు చేసి శైవాలయాల్లో పూజలు నిర్వహించారు. అమరావతి, ద్రాక్షారామం, పాలకొల్లు, విజయవాడ, శ్రీశైలం, మహానంది, కాళహస్తి తదితర పుణ్యక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.విజయవాడ కృష్ణానదిలోని పున్నమిఘాట్, కృష్ణవేణి, పవిత్ర సంగమంలో భక్తులు పుణ్యస్నానాలతో మొక్కులను చెల్లించుకుంటున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయనాకి భక్తులు పోటెత్తారు. శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసారు. తెల్లవారుజామునుంచే శివుడికి భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి..స్వామివారిని దర్శించుకున్నారు. జగ్గయ్యపేట మండలం ముత్యాలకు భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచి కృష్ణానదిలో భక్తులు స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. తోట్లవల్లూరు మండలం ఐలూరు రామేశ్వరస్వామి ఆలయానికి భక్తులు తరలివచ్చారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా శైవలయాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. త్రిపురాంతకం, భైరవకొన, జమ్ములపాలెం, సోపిరాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రిని పుస్కరించుకుని పట్టిసీమ కేత్రానికి భక్తులు తరలివచ్చారు. అటు పాలకొల్లు క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. మరోవైపు పట్టిసీమ పట్టిసాచలక్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. వీరభద్రేశ్వర స్వామికి వంశపారంపర్య ధర్మకర్తలు తొలిపూజ నిర్వహించారు. సామర్లకోట కుమారరామ భీమేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ద్వారకాతిరుమల శేషాచల కొండపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శివనామస్మరణతో శివాలయం మారుమోగుతోంది. స్వామివారికి భక్తులు అభిషేకాలు నిర్వహించారు. తిరుపతి కపిలతీర్థంలో శివరాత్రి సందర్భంగా భక్తులు పోటెత్తారు. కపిలతీర్థం జలపాతం దగ్గర భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఆపై మహిళలు పిండి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. రాజమండ్రి

# రెండోరోజూ ముగిసిన వంశీ విచారణ

### మైనింగ్ తవ్వకాలప తెలియదని సమాధానం

### సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపులపై ఆరా

విజయవాడ,ఫిబ్రవరి26: మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రెండో రోజు విచారణ ముగిసింది. పోలీసులువంశీని 20 ప్రశ్నలు పైగా సంధించారు. నిన్నటి లాగే పోలీసులు అడిగిన కొన్ని ప్రశ్నలకు నాకు తెలియదు, సంబంధం లేదు అంటూ వంశీ సమాధానం చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో మైనింగ్ అక్రమా తవ్వకాలు జరిపారా అని వంశీని పోలీసులు ప్రశ్నించినట్టు సమాచారం. మైనింగ్‌కి తనకు ఎలాంటి సంబంధం లేదని.. కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సమాధానం ఇచ్చినట్టు సమాచారం. మంగళవారం పోలీసులు అడిగిన ప్రశ్నలకు వంశీ సరైన సమాధానం చెప్పలేదు. దీంతో.. ఈ రోజు టెక్నికల్ ఎవిడెన్సులు చూపించి అధికారులుప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టే ప్రయత్నం చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపులు వెనుక ఎవరెవరూ ఉన్నారు అనే కోణంలో పోలీసులు ప్రశ్నలు సంధించారు. సత్యవర్ధన్‌ను హైదరాబాద్ నుంచి విశాఖకు తీసుకుని వెళ్ళినప్పుడు ఎవరెవరు ఉన్నారని పోలీసులు ప్రశ్నించారు. అనంతరం.. వైద్య పరీక్షలు నిమిత్తం కృష్ణలంక పోలీసు స్టేషన్ నుంచి జీజీహెచ్‌కు తరలించారు. వల్లభనేని వంశీని కిడ్నాప్, బెదిరింపుల కేసులో అరెస్ట్ చేసిన విషయం విదితమే.. కాగా, వల్లభనేని వంశీ రిమాండ్‌ను మార్చి 11వ తేదీ వరకు పొడిగించింది కోర్టు.. వంశీ సహా నిందితుల రిమాండ్ పొడిగించారు. ఈ క్రమంలో.. వంశీతో పాటు మరో ఇద్దరిని పోలీసులు మూడు రోజులు కస్టడీలోకి తీసుకున్నారు. అతనిపై మరో రెండు కేసులు నమోదు చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో రైతులకు ప్రభుత్వం అందించిన పరిహారం అందించకుండా 128 మంది రైతులను మోసం చేయడంపై కేసు నమోదు చేశారు. అలాగే తెలప్రోలుకు చెందిన శ్రీధర్ రెడ్డి వివాదం సెట్టిల్మెంట్‌లో పొలం రిజిస్ట్రేషన్ చేయిస్తానంటు భూమిని కబ్జా చేసినందుకు వంశీ ఆయన అనుచరులుపై మరో కేసు నమోదు అయింది. సీట్ ఏర్పాటు తరువాత నిన్న ఒక్క రోజే గన్నవరం నియోజకవర్గంలో వంశీ ఆయన అనుచరులుపై మొత్తం మూడు కేసులు నమోదు నమోదయ్యాయి. వంశీపై నమోదైన కేసుల అన్ని సీట్‌కు ఇవ్వాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించారు. మరోవైపు వంశీ మూడు రోజుల కస్టడీని రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మంగళవారం మెమో దాఖలైంది. నిందితుల తరఫు న్యాయవాది తానికొండ చిరంజీవి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ న్యాయస్థానంలో ఆ మెమో దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం నిందితులను విచారించే ప్రదేశం ముందుగా వారి తరఫున న్యాయవాదులకు తెలియజేయాలని, విచారణ సమయంలో మూడు నుంచి నాలుగుసార్లు నిందితులతో న్యాయవాదులు మాట్లాడుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ విషయాలను దర్యాప్తు అధికారులు తమకు తెలియజేయలేదని, అందువల్ల పోలీసు కస్టడీని రద్దు చేయాలని కోరారు. కాగా పోలీసుల విచారణ సమయంలో ఆహారం ముట్టుకోవడానికి వంశీ ఇష్టపడలేదని తెలిసింది. వంశీని విచారిస్తున్న ఏసీపీ దామోదర్ మధ్యాహ్న సమయంలో భోజనం చేయమని అడిగారు. తాను భోజనం చేయనని వంశీ సమాధానం ఇచ్చారు. తాగడానికి నీళ్లు మాత్రం ఇవ్వమని కోరారు. మిగిలిన ఇద్దరు నిందితులు భోజనాలు చేశారు.

# శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్తులు

### స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం

### హాజరైన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

తిరుపతి,ఫిబ్రవరి26: శ్రీకాళహస్తి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శివరాత్రి పర్వదినం సందర్బంగా పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. క్యూలైన్లలో భారీగా భక్తులు బార్లు తీరారు. .బుధవారం తెల్లవారుజాము ఒంటిగంట నుంచే ఆలయ అధికారులు భక్తులకు దర్శనాన్ని కల్పిస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో అన్ని రకాల ఆర్జిత సేవలను అధికారులు రద్దు చేశారు. మహా లఘు దర్శనానికి మాత్రమే పరిమితం చేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీకాళహస్తి ఆలయానికి చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తొలుత దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో బాపిరెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి.. స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామివారి దర్శనార్థం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. భక్తుల మనోభావాలను కాపాడటానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రాత్రి ఒంటిగంటకు మహా లింగోద్భవం జరుగుతుంది. సామాన్య దర్శనంతో పాటు రూ. 200, 500 రూపాయల ప్రత్యేక దర్శనాలను అధికారులు ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం కోసం రెండు గంటల సమయం పడుతోంది. మహాశివరాత్రి నేపథ్యంలో 13 రోజులపాటు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల కారణంగా శ్రీకాళహస్తి విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా విరాజిల్లుతోంది. శ్రీకాళహస్తి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడా విమర్శలకు తావు లేకుండా శ్రీకాళహస్తి ఆలయంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. భగవంతుని దృష్టిలో అందరూ సమానులేనని, సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకొని కొత్త మార్పులు చేశామన్నారు. గతంలో మాదిరి రాజకీయ స్వార్థంతో కాకుండా భక్తులందరికీ ఒకే రకమైన దర్శన భాగ్యం కల్పిస్తున్నా మన్నారు. ఇకపై ప్రతి ఏటా ఇలాంటి పద్ధతినే శ్రీకాళహస్తి ఆలయంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

### నదీ,సముద్ర స్నానాలతో తరించిన భక్తజనం

### పంచారామ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

### ప్రధాన శైవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు



పుష్కర ఘాట్, కోటిలింగాల ఘాట్‌లో భక్తులు పోటెత్తారు. ఏలేశ్వరంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఏలేరు నది తీరంలో భక్తుల పుణ్యస్నానాలు ఆచరించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని పంచారామ క్షేత్రం సోమారామంకు భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## నేడు మూడు ఎమ్మెల్సీలకు ఎన్నిక

మెదటిపేజీ తరువాయి...

సంబంధం ఉన్న ఒక ఉపాధ్యాయ సంఘం బలపర్చడంతో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ సహా మరికొందరు భాజపా నేతలు ఆయనకు మద్దతిస్తున్నారు. విజయనగరం జిల్లాలో ఈ ఇద్దరు అభ్యర్థుల వర్గీయులు మొదటి ప్రాధాన్యత ఓటు ఒకరికి, రెండో ప్రాధన్యతా ఓటు మరొకరికి పరస్పరం వేసుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. శ్రీకాకుళం జిల్లాలో యూటీఎఫ్ బలంగా ఉంది. గత ఎన్నికల్లో రఘువర్మకు యూటీఎఫ్ మద్దతివ్వగా, ఈసారి యూటీఎఫ్ నుంచే అభ్యర్థి బరిలోకి దిగడంతో ఆయన విజయావకాశాలపై కొంత ప్రభావం పడుతుందని భావిస్తున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి, పీడీఎఫ్ అభ్యర్థుల మధ్య పోటీ రసవత్తరంగా మారింది. అధికార కూటమి తరఫున బరిలో నిలిచిన తెదేపా నేత పేరాబత్తుల రాజశేఖరం విజయానికి ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన తెదేపా, జనసేన, భాజపా నాయకులు గట్టిగా పనిచేస్తున్నారు. పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవుల్ని గెలిపించేందుకు సీపీఎంతో పాటు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు కృషిచేస్తున్నాయి. గత ఎన్నికల్లోలా భారీ ప్రచారాలు, విందులు వినోదాల హడావుడి ఈసారి లేదు. చాపకింద నీరులా అభ్యర్థులు ప్రచారం కొనసాగించారు. ధనప్రభావం కొంచెం ఎక్కువే ఉంది. కృష్ణా-గుంటూరు స్థానంలో హోరాహోరీ పోటీ ఉంది. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఎన్నిక ఆసక్తికరంగా మారింది. బరిలో 25మంది ఉన్నా ప్రధానంగా కూటమి అభ్యర్థి, తెదేపా సీనియర్ నేత, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మధ్యే ఉంది. ఎన్నికల ప్రకటన వెలువడక ముందే ఆలపాటి అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఆయన అన్నింటా ఒకడుగు ముందే ఉన్నారు. అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో తెదేపా, జనసేన, భాజపా నాయకుల్ని ఒకతాటిపైకి తెచ్చి వారి అండతో ఓటర్ల మద్దతు కూడగట్టారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న కేఎస్ లక్ష్మణరావు పీడీఎఫ్ తరఫున ఐదోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఉపాధ్యాయ సంఘాలు, వామపక్షాలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాల్లో పట్టు ఉండటం లక్ష్మణరావుకు కలిసొచ్చే అంశం. పోటీపరీక్షలకు శిక్షణ ఇచ్చిన అనుభవం ఉండటంతో పట్టభద్రులతో నేరుగా సంబంధాలు ఉన్నాయి. వామపక్ష అనుబంధసంఘాలు లక్ష్మణరావు తరఫున ప్రచారం చేయడంతో ఎక్కువమందిని కలవగలిగారు. కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారన్న నమ్మకం. విస్తృతంగా ఓటర్ల నమోదు చేపట్టి, ఇంటింటి ప్రచారం చేయడం. ఎస్టీయూ, నోబుల్ టీచర్స్ అసోసియేషన్, టీఎన్‌యూఎస్, ఏపీటీఎఫ్, ఆఎ÷-టా తదితర సంఘాల మద్దతు. మూడు దశాబ్దాలకుపైగా రాజకీయాల్లో ఉండడం, ఎమ్మెల్యే, మంత్రిగా పలువురితో పరిచయాలు కలసి వస్తున్నాయి.

## మద్యం ప్రియులకు జడ్జి సరికొత్త శిక్ష

నంద్యాల,ఫిబ్రవరి26(ఆర్ఎన్ఎ): బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పోలీసులకు పట్టుబడిన వారికి నంద్యాల జిల్లా బనగానపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సరికొత్త శిక్ష విధించింది. మద్యం అనర్థాలు, రహదారి నిబంధనలపై ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో నిల్చోవాలని తీర్పునిచ్చింది. పలు గ్రామాలకు చెందిన 47 మంది మద్యంప్రియులను గుర్తించి న్యాయస్థానం ఎదుట పోలీసులు హాజరుపరిచారు. వారిలో పరివర్తన కోసం న్యాయమూర్తి షేక్ అబ్దుల్ రెహ్మాన్ ఈ ఉత్తర్వులిచ్చారు.

## ఆధారలతో మాట్లాడినా అడ్డుకున్నారు

### విసిల రాజీనామాలు గతంలో ఎప్పుడూ జరగలేదు

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

అమరావతి,ఫిబ్రవరి26: తాను అన్ని ఆధారాలతో మాట్లాడుతుంటే బెదిరిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు.. శాసనమండలిలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావిస్తుంటే అధికార పార్టీ సభ్యులు తట్టుకోలేకపోతున్నారన్న ఆయన.. ఆధారాలతో సహా మాట్లాడుతుంటే.. బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విద్యారంగ సమస్యలను ప్రస్తావించాను.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 17 మంది వైస్ ఛాన్సలర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. వైస్ ఛాన్సలర్ల ఛాంబర్ ల లోకి వెళ్లి మరీ బెదిరించారని ఆరోపించారు.. ఇద్దరితో మాత్రం రాజీనామా చేయించలేదు.. వీరిలో ఒకరు వారి సామాజిక వర్గానికి చెందినవారు.. మరొకరు మంత్రి అచ్చెన్నాయుడు మిత్రుడికి సంబంధించినవారిని తెలిపారు.. గతంలో ఎప్పుడు ఇలా జరగ లేదన్నారు. బెదిరించి రాజీనామా చేయించారని నేను ఆరోపించారు.. బెదిరించినట్లు ఆధారాలు ఇస్తే జుడిషియల్ విచారణ వేస్తామని విద్యాశాఖ మంత్రి లోకేష్ కోరారు..

## శ్రీ వేంకటేశ్వర కళ్యాణం కమనీయం.....రమణీయం....



నంద్యాల జిల్లా తేదీ :26-02-2025నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం ముదురాళ్ళపల్లే గ్రామంలో పూజారులు శివ శంకర్ శర్మ , దుర్భాక అనిల్ కుమార్ శర్మ వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి నెల శ్రవణా నక్షత్రం సంధర్భంగా ఆలయములో కల్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణం జరుగుతుందని తెలిపారు.అనంతరం దేవాలయము చుట్టూ పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు పులి చిన్న ఓబుల్ రెడ్డి ధర్మపత్ని పద్మావతి , ఉభయదాతలు అయ్యపు రాజ ధర్మపత్ని సుజిత , పబ్బతి రమణయ్య ధర్మపత్ని రజనిప్రియ , వల్లంకొండు కృష్ణమూర్తి ధర్మపత్ని లలితమ్మ , గ్రామ భక్తులు , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల జిల్లా తేదీ :26-02-2025×నంద్యాల .... మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రథమనంది దేవస్థానం నందు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు . అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ శివుడి అనుగ్రహంతో ప్రజలందరి జీవితాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తికరంగా అందాలని, ప్రతీ ఇల్లు శోభాయమానంగా వెలుగొందాలని పార్వతీ పరమేశ్వరులని వేడుకున్నారు. శివుని దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని ఆలయ కమిటీ వారికి తెలిపారు ... అనంతరం ఫిరోజ్ గారిని వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారుఈ కార్యక్రమంలో ప్రథమనంది దేవస్థానం కార్యనిర్వహణాధికారి గోపి , ప్రధాన అర్చకులు ప్రవీణ్ , రాఘవేంద్ర శర్మ , కామిని మల్లికార్జున , గోవింద నాయుడు , బుగ్గ రాముడు మారుతీ ప్రసాద్ , ఉప్పరి సురేష్ కుమార్ , బద్రిశెట్టి రవి , శివశంకర్ , భాస్కర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివుని ఆరాధనలో భాగస్వాములయ్యారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు.....

రుద్రవరం.ఫిబ్రవరి25:మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రం రుద్రవరంలోని భాస్కర నదీశ్వర స్వామి, శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు శివునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగేనల్లమల్ల అడవులలో వెలసిన ఉల్లెడ ఉమామహేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నియమనిష్టలతో ఉపవాసం ఉంటూ జాగారం చేయడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు పెద్ద కంబలూరు మల్లేశ్వరుడు, నంది పల్లె నాగరాజు మహాశివరాత్రి సందర్భంగా శివాలయమును అందంగా అలంకరించి వచ్చిన భక్తుల దర్శనార్థం ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. అనంతరం పూజారి కాశీ విశ్వనాధ రెడ్డి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇందులో భాగంగా పూజారి కాశీ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ నల్లమల అడవి ప్రాంతంలో ఎత్తైన కొండల మధ్య వెలసిన క్షేత్రం ఉల్లెడ ఉమా మహేశ్వరస్వామి ఆలయం కొండలపై నుండి వచ్చే అందమైన నీటి సెల చూడడానికి ఎంతో అద్భుతంగా ఉంటుంది. ఈ ఆలయం పురాతనమైనది ప్రతి అమావాస్య, పౌర్ణమి మరియు మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనడానికి కర్నూలు , నంద్యాల జిల్లాల భక్తులు పాల్గొని వారు కోరిన కోరికలను తీర్చినందుకు తమ తలనీలాలను సమర్పించుకొని మొక్కుబడులను తీర్చుకొని స్వామి సేవలో పాల్గొంటారని పూజారి తెలిపారు. జాగారం కొరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు కలుగొట్ల రామచంద్రారెడ్డి అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.



## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సౌత్ ఇండియా అడిషనల్ జనరల్ సెక్రటరీ గా గరికి అరుణ్ కుమార్ నియమితులు



శ్రీకాకుళం(విజయ సారథి ):శ్రీకాకుళం జిల్లా

ఆముదాలవలస వాసి అయిన రెవ్ గరికి అరుణ్ కుమార్ గారిని దక్షిణ భారత అదనపు ప్రధాన కార్యదర్శి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ శ్రీ చెన్నుపాటి శ్రీకాంత్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు .ఈ సందర్భంగా గరికి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడిగా బాధ్యత లు వహిస్తు మానవ హక్కులపై గ్రామస్థాయి నుండి ప్రజలకు అవగాహన కల్పించి వారి పక్షముగా, పేదల పక్షముగా న్యాయం కోసం నిలబడడమే ప్రామాణికంగా అనేకమైన సామాజిక కార్యక్రమాలు పేదలకి బడుగులు బలహీనులు మైనారిటీలు వెనుకబడిన వర్గాల వారికి అందిస్తూ ఉన్న నాకు ఇంత జాతీయ స్థాయి బాధ్యతలను నాపై నమ్మకం ఉంచి నియమించినటువంటి గౌరవ అధ్యక్షులు గారికి జాతీయ కార్యవర్గానికి నా హృదయపూర్వకమైనటువంటి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి నమ్మకాన్ని తప్పకుండా ప్రజల్లోకి హెచ్.ఆర్.సి.ఐ. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా అని తీసుకొని వెళ్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సామర్లకోట చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామిని దర్శించిన కాకినాడ జిల్లాకలెక్టర్ సన్మోహన్.

కాకినాడ(విజయసారథి):కాకినాడ జిల్లా సామర్లకోట లో వేంచేసి ఉన్న శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి దేవస్థానంనందుశివరాత్రి మహోత్సవం సందర్భంగా బుధవారం తెల్లవారు జాము నుండి వేల సంఖ్యలో భక్తులు శివ స్మరణతో కోనేటి స్నానాలు ఆచరించిస్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించి, బాలా త్రిపుర సుందరి అమ్మవారి విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఎటువంటి ఆర్భాటం లేకుండా సామాన్యుడు వలే స్వామివారిని దర్శించుకొనిఆలయ కార్య నిర్వహణ అధికారి బి.నీలకంఠం ఇతర సిబ్బందిని ఆలయంలో భక్తుల కొరకు చేసిన ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. దేశంలోని



నలుమూలల నుండి వేల సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ సిబ్బంది దాతలు తెల్లవారుజాము నుండి అల్పాహారం మధ్యాహ్నం అన్న ప్రసాదం చిన్న పిల్లలకు పాలు వంటివి అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలతో పెద్దాపురండి.ఎస్.పి శ్రీహరి రాజు సూచనల మేరకు సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని బాద్రత ఏర్పాట్లను చేశారు. అదేవిధంగా మెడికవర్ ఆసుపత్రి వారు, ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఫైర్ సిబ్బంది ఇతర శాఖల అధికారులు భక్తులకు ఎటువంటిఅవరోధం కలక్కుండా అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారంనాయకులు ప్రభుత్వ అధికారులువేల సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సోమేశ్వర శర్మశివరాత్రి ప్రత్యేకతను గురించి వివరించారు.

## కూలిన సైనిక విమానం.. 46 మంది మృతి

సూడాన్ లో ఘోర విమాన ప్రమాదం సంభవించింది. టేకాఫ్ అయిన కాసేపటికే సైనిక విమానం కుప్పకూలిపోయింది ఈ ఘటనలో 46 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.సయిద్నా ఎయిర్ బెస్ నుంచి మంగళవారం రాత్రి ఆర్మీ ఫ్లైట్ టేకాఫ్ అయ్యింది. గాల్లోకి ఎగిరిన కాసేపటికే నివాన ప్రాంతంలో కూలిపోయింది. ఈ ఘటనలో 46 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆర్మీ అధికారులతోపాటు సాధారణ పౌరులు కూడా ఉన్నట్లు తెలిసింది. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సూడాన్ మీడియా పేర్కొంటోంది. రంగంలోకి దిగిన అధికారులు ప్రమాద స్థలి వద్ద సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.కాగా,



అమెరికాలో ఘోర విమాన ప్రమాదం తప్పిన విషయం తెలిసిందే. మిడ్‌డే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లో రెండు విమానాలు దాదాపు ఢీ కొనబోయాయి. అయితే పైలట్ అప్రమత్తతతో తృటిలో ప్రమాదం తప్పినట్లైంది. మంగళవారం ఉదయం 8:50 గంటల సమయంలో సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ కు చెందిన విమానం (2504) ఒమాహ్ నుంచి చికాగో మిడ్‌వే ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంది. రన్‌వేపై ల్యాండ్ అయ్యేందుకు సిద్ధమైంది. విమాన చక్రాలు కూడా రన్‌వేకి తాకాయి. ఇక అదే సమయంలో రన్‌వేపై ఓ ప్రైవేట్ జెట్ ఉన్నట్టుండి విమానానికి అడ్డంగా వచ్చింది. దీన్ని గమనించిన సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ పైలట్ వెంటనే అప్రమత్తమై విమానాన్ని టేకాఫ్ తీసుకున్నారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

## ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు కాల్పులు

శ్రీనగర్: ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు దాడి చేశారు. విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. అయితే ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని ఆర్మీ అధికారులు తెలిపారు. అదనపు బలగాలను ఆ ప్రాంతానికి తరలించినట్లు పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో సుందర్‌బని మల్లా రోడ్డు వద్ద ఫాల్ గ్రామం సమీపంలోని అటవీ ప్రాంతంలో గస్తీ



నిర్వహిస్తున్న ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. సుమారు రెండు రౌండ్లు ఫైరింగ్ జరిగినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని చెప్పారు.కాగా, సరిహద్దు సమీపంలోని ఈ ప్రాంతంలో ఉగ్రవాదుల చొరబాట్లు సాధారణమని ఆర్మీ అధికారులు తెలిపారు. పెట్రోలింగ్ వాహనంపై కాల్పుల సంఘటన నేపథ్యంలో అదనపు బలగాలు అక్కడకు చేరుకున్నట్లు చెప్పారు. ఉగ్రవాదుల కోసం కూంబింగ్ జరుగుతున్నదని వెల్లడించారు.మరోవైపు పంజాబ్‌లోకి ప్రవేశించిన పాకిస్థాన్ చొరబాటుదారుడ్ని భద్రతా దళాలు కాల్చి చంపాయి. పఠాన్‌కోట్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద బుధవారం తెల్లవారుజామున ఈ సంఘటన జరిగింది. పాకిస్థాన్ చొరబాటుదారుడ్ని గుర్తించిన బీఎస్ఎఫ్ దళాలు అతడ్ని వారించాయని, అయినప్పటికీ చొరబాటుకు యత్నించగా కాల్చి చంపినట్లు అధికారులు వెల్లడించారు.

## పాతపట్నం ఎమ్మెల్యే ను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ.



శ్రీకాకుళం(విజయ సారథి):రేపు జరగబోయే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఈరోజు పాతపట్నం శాసనసభ్యులు శ్రీ మామిడి గోవిందరావు గారు ను కార్యాలయంలో కలిసిన పాకలపాటి రఘువర్మ గారికి నియోజవర్గం నుండి అత్యధిక మెజార్టీ అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు దుస్సాల్వాతో సత్కరించారు. సౌమ్యుడు వివాదా రహితుడైన రఘువర్మ గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులను ఎమ్మెల్యే విన్నవించారు.

## తామరాడ దాసాంజనేయ గుడి వద్ద భారీ అన్నదానం


కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామివారి 15వ వార్షికోత్సవం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే మహాశివరాత్రి నీ పురస్కరించుకొని బుధవారం దాసాంజనేయ స్వామి గుడి వద్ద భారీ స్థాయిలో గ్రామస్తులు మరియు దాతల సహాయ సహకారంతో భారీ స్థాయిలోఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం లో తామరాడ, రామచంద్రాపురం, పాలెం, గోనేడ, సోమరాయణంపేట మరియు ఇతర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శించుకుని అన్నదానం స్వీకరించారు.

## అగ్ని ప్రమాదంలో మహిళకు గాయాలు.....

రుద్రవరం ఫిబ్రవరి25:మండలంలోని పెద్ద కంబలూరు గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి అనే మహిళకు అగ్నిప్రమాదంలో గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు పెద్ద కంభలూరు గ్రామానికి చెందిన ఆదిలక్ష్మిని ఎర్రగుంట్ల గ్రామానికి ఇచ్చి వివాహం చేశారన్నారు. అయితే వీరు గ్రామానికి పండుగకు వచ్చి ఇంటిదగ్గర చలిమంట వేసుకొని చలి కాచుకుంటుండగా ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి ఆమెకు గాయాలు అయ్యాయన్నారు. దీంతో వెంటనే ఆమె భర్త ఓబులేసు రుద్రవరం 108 వాహనానికి సమాచారం అందించగా వారు వచ్చి ఆమెకు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## 2026 ఎన్నికల్లో చరిత్ర తిరగరాస్తాం: విజయ్

హైదరాబాద్ : వచ్చే ఎన్నికల్లో తామే గెలుస్తామని సినీ నటుడు, టీవీకే చీఫ్ దళపతి విజయ్ ధీమా వ్యక్తం చేశారు. మహాబలిపురంలో టీవీకే పార్టీ మహానాడులో ఆయన మాట్లాడారు. 2026 ఎన్నికల్లో చరిత్ర తిరగరాస్తామని చెప్పారు. పెత్తందార్లు, భూస్వాములు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో గెలిచి సామాన్యులకు రాజ్యాధికారం కల్పిస్తామన్నారు. త్వరలోనే పార్టీలోకి కీలక నేతల చేరికలు ఉంటాయని తెలిపారు.



## కేజ్రీవాల్ రాజ్యసభకు వెళ్లడం లేదు.. అవి ఆధారంలేని ఊహాగానాలు : ఆప్




ఆమ్ ఆద్మీ పార్టీచీఫ్ అర్వింద్ కేజ్రీవాల్ రాజ్యసభ సభ్యుడి గా పార్లమెంటు కు వెళ్లనున్నారని జరుగుతున్న ప్రచారాన్ని ఆప్ కొట్టిపారేసింది. అర్వింద్ కేజ్రీవాల్ రాజ్యసభకు వెళ్లడం లేదని, అవన్నీ ఆధారంలేని ఊహాగానాలని ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంకా కక్కర్ చెప్పారు. ఇదంతా మీడియా చేస్తున్న అసత్య ప్రచారమని ఆమె తోసిపుచ్చారు.కేజ్రీవాల్‌పై ఇంతకుముందు కూడా మీడియాలో ఇలాంటి ఊహాగానాలే కొనసాగాయని, ఆయన పంజాబ్ ముఖ్యమంత్రి కాబోతున్నారనే ప్రచారం జరిగిందని కక్కర్ గుర్తుచేశారు. ఇప్పుడు రాజ్యసభకు వెళ్తున్నారనే ప్రచారం జరుగుతోందని, ఇది కూడా మీడియా చేస్తున్న ఉత్త ప్రచారమేనని ఆమె కొట్టిపారేశారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com